కౌంట్‌డౌన్ 18

నామినేషన్ కౌంటర్ 6వ రోజు		
ఎంపీ/ఎమ్మెల్యే నియోజకర్గాలు	ఆరో రోజు నామినేషన్లు	మొత్తం
ఏలూరు ఎంపీ	05	16
1.ఉంగుటూరు	04	14
2.దెందులూరు	07	14
3.ఏలూరు	03	10
4.పోలవరం	04	13
5.చింతలపూడి	06	14
6.నూజివీడు	04	12
7.కైకలూరు	07	18
మొత్తం	35	100
నరసాపురం ఎంపీ	00	14
1.ఆచంట	00	06
2.పాలకొల్లు	00	06
3.నరసాపురం	00	05
4.భీమవరం	00	10
5.ఉండి	00	12
6.తణుకు	00	10
7.తాడేపల్లిగూడెం	00	07
మొత్తం	00	56



కొల్లేరు ఘోష!

సమస్యలు పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

తాము అధికారంలోకి వస్తే మీ బతుకులను మార్చేస్తామంటూ గత ఎన్నికల సమయంలో జగన్ హామీలు కురిపించారు. అదంతా నమ్మి ఓట్లేసిన ప్రజలను నడికొల్లేరులో వదిలేశారు. కనీసం పొట్ట కూటి కోసం వలసలు వెళుతున్న కూలీలను నివారించడంలోనూ వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చి తర్వాత గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా కొల్లేరు ప్రజల సమస్యల వైపు కన్నెత్తి చూడలేదు. ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చకుండా జగన్ ప్రభుత్వం గాలి కొదిలేసింది.

- ఉపాధి లేక వలస పోతున్న ప్రజలు
- బిక్కుబిక్కుమంటూ గ్రామాల్లో వృద్ధులు
- ఎమ్మెల్సీ ఇచ్చినా నెరవేరని సమస్యలు
- రెగ్యులేటర్ ఊసే లేదు

కైకలూరు, ఏప్రిల్ 24 : కొల్లేరు మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి సహాయసహకారాలు లేకపోవడంతో వేలాది కుటుంబాలు కొల్లేరును వదిలి కర్ణాటక, మహారాష్ట్ర, నాందేడ్, నెల్లూరు, ఒంగోలు, గద్వాల్ వంటి ప్రాంతాలకు పొట్ట చేతపట్టుకుని వలసలు పోయారు. అక్కడ కూడా సరైన ఉపాధి లేక నిత్యం దినదిన గండంగానే జీవితాలు సాగిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను సైతం తుంగలో తొక్కి ప్రజల జీవనోపాధిని దెబ్బతీశారు. గత ప్రభుత్వ హయాంలో ఏటా మత్స్యకారులకు కొల్లేరు స్పెషల్ స్కీం కింద రూ.210 కోట్లతో వారి సంక్షేమానికి కృషి చేసింది. ఫిషరీస్ డెవలప్‌మెంట్ స్కీల్ ద్వారా రుణాలను అందించింది. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా మత్స్యకారులకు బైకులు, ఆటోలు, ఫోర్‌వీలర్ వాహనాలను సబ్సిడీపై అందించింది. బ్లూరీ వెల్యూషన్ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీపై కొల్లేరులోని 152 మంది మత్స్యకార కుటుంబాలకు వెదురుగెడలు, వలలు కొనుగోలు చేసుకునేందుకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం అందించింది. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకాలన్ని మూతపడి ప్రజలకు ఎలాంటి ఉపాధి లేకుండాపోయింది. కొల్లేరు పరిధిలోని ఏ వైసీపీ ఎమ్మెల్యే కొల్లేరు సమస్యలను చట్టసభల్లో లేవనెత్తలేదు. జిల్లాలోని కొల్లేరు నుంచి సుమారు 6,136 కుటుంబాలు వలసలు వెళ్లిపోయారు. అత్యధికంగా కైకలూరు మండలం శృంగవరప్పాడులో 560 కుటుంబాలు పొరుగు రాష్ట్రాల్లో జీవిస్తున్నాయి. పిల్లలను, వృద్ధులను ఇళ్లవద్ద వదిలేసి పొరుగు రాష్ట్రాల్లో కూలి పనులు చేసుకొని వచ్చే అరకొర డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. అనారోగ్యాలకు గురైనా ఆస్పత్రికి తీసుకువెళ్ళే దిక్కు లేక వృద్ధులు పడుతున్న వేదన వర్ణనాతీతం. కొల్లేరు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది ప్రజలకు ఉపాధి కల్పిస్తామని వరాల జల్లులు కురిపించిన వైసీపీ ప్రభుత్వం విఫలమైంది.

రెగ్యులేటర్ నిర్మాణం ఊసే లేదు..

కొల్లేరు సరస్సులో నీటి నిల్వలు పెంచి మత్స్యకారులు చేపల వేట చేసుకుని జీవించేందుకు రెగ్యులేటర్ నిర్మాణం చేస్తామని జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు వరాలజల్లు కురిపించారు. అధికారంలోకి వచ్చాక ఏయే ప్రాంతాల్లో రెగ్యులేటర్ నిర్మాణం చేయాలో చర్చించకుండా గాలికొదిలేశారు. కొల్లేరు పరిదిలో ఐదు నియోజక వర్గాల వైసీపీ ఎమ్మెల్యేలున్నా కొల్లేరు ప్రజల సంక్షేమం, రెగ్యులేటర్ నిర్మాణం పట్టించుకోలేదు.

పేరుకే వడ్డి కార్పొరేషన్

జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో కొల్లేరు అభివృద్ధి కోసం ఆ గ్రామాల్లో నివసించే వడ్డిలకు లబ్ధి చేకూరుస్తామంటూ వడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయగా చైర్మన్‌గా కైకలూరు మండలం శృంగవరప్పాడుకు చెందిన సైదు సంతోషి గాయత్రి మూడేళ్ల పాటు పదవీలో కొనసాగారు. కార్పొరేషన్ ద్వారా కూడా కొల్లేరు గ్రామాల్లో వడ్డి కులస్తులకు ఏ విధమైన సంక్షేమం అందలేదు.

ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా..

కొల్లేరు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆ ప్రాంతానికి చెందిన ఒకరికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని జగన్మోహన్‌రెడ్డి టీడీపీ నుంచి జయమంగళ వెంకటరమణను వైసీపీలోనికి తీసుకుని ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. వారికి పదవి వచ్చి 14 నెలలు గడిచినా కొల్లేరు సమస్యలపై ఎక్కడా చర్చించిన దాఖలాలు లేవు.

కొల్లేరుకు అటానమస్ బోర్డు ఏర్పాటు చేయాలి

- కొల్లేరు ప్రజారక్షణ సమితి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య డిక్లరేషన్

ఏలూరు రూరల్, ఏప్రిల్ 24 : కొల్లేరుకు అటానమస్ బోర్డు ఏర్పాటు చేయాలని కొల్లేరు ప్రజారక్షణ సమితి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా ఏలూరులో బుధవారం ఈ మేరకు సమావేశం నిర్వహించి కొల్లేరు వాసుల న్యాయమైన సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ డిక్లరేషన్‌ను రూపొందించారు. కొల్లేరు ఉద్యమ కారిణి ఘంటసాల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల కొల్లేరు ప్రజలు పడుతున్న ఇబ్బందులపై పాట చిత్రీకరించి విడుదల చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం కొల్లేరు ఆక్రమణలు, అక్రమ చెరువులు తవ్వకాలు, పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని, జీవనోపాధి కోల్పోయి అనేకమంది వలస వెళ్ళారని కొల్లేరుకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా కొల్లేరు ప్రజలు, పెద్దలతో కలిసి కొల్లేరు ప్రజలు పడుతున్న ఇబ్బందులు, బాధలు తెలుసుకుని డిక్లరేషన్‌ను రూపొందించామని, కొల్లేరుకు అటానమస్ బోర్డు ఏర్పాటు చేయాలని తీర్మానించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష, అధికారపక్ష, ఇతర రాజకీయపార్టీ నాయకులను కలిసి కొల్లేరు సమస్యలను వారి మేనిఫెస్టోలో పొందుపరచాలని కోరతామన్నారు. ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ మంచినీటి సరస్సుగా ఉన్న కొల్లేరు ఆక్రమణకు గురికావడంతో అనేకమంది వడ్డీలు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ, చేపలు, పక్షులు, మనుషులను రక్షించుకోవాలంటే కొల్లేరు అటానమస్ బోర్డు కావాలన్నారు. కొల్లేరు కాంటూరు కుదింపు విషయంలో కేంద్రం అశ్రద్ధ చేసిందని మండిపడ్డారు. కొల్లేరు డిక్లరేషన్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరీమ్ పాషా, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగేంద్రరావు, కొండా దుర్గారావు, పీవోడబ్ల్యూ నాయకురాలు గంగారత్నం, సుధాకర్, నాగరాజు, చందు పాల్గొన్నారు.



కొల్లేరు డిక్లరేషన్ ఆవిష్కరిస్తున్న కొల్లేరు పరిరక్షణ సమితి నాయకులు

ఆ ఓటు..ఈ ఓటు మాకే..!

పోలింగ్ గడువు ముంచుకొస్తున్న వేళ ముందస్తుగానే పటిష్ఠంగా ఓటరు ముందుకు చేరేందుకు... వారి మద్దతు పొంది సునాయాసంగా గెలుపొందేందుకు ప్రధాన పక్షాలన్ని ఎవరి ఎత్తుగడ వారు వేస్తున్నారు. ఓటుకు నోటుకు లింక్ పెట్టే క్రమంలో అధికారపక్షం వెంపర్లాడు తోందని, అడ్డగోలు, అడ్డదారి వ్యవహారాలతో ఓట్లు పొందాలని ఆ పార్టీ భావిస్తోందని ఇప్పటికే మిగతా పక్షాలు విరుచుకు పడుతూనే ఉన్నాయి. దీనికి విరుగుడుగా సాధ్యమైనంత మేర ఓటరు మద్దతుకు వీలుగా కూటమి మరో వ్యూహం అమలు చేస్తోంది. ఒకపార్టీ మద్దతు దారులు, అనుకూలురు, ఇంకోపార్టీకి అనుకూలంగా ఓటు బదిలీ చేసే క్రమంలో ఎలాంటి ఒత్తిళ్లు, ఏమరపాటు లేకుండా ముందస్తుగానే కూటమిలోని పార్టీలు సిద్ధమవుతున్నాయి. దీన్ని బ్రేక్ చేసేందుకు వైసీపీ వెంపర్లాడుతోంది.

- ఇదే కూటమి లక్ష్యం.. అసెంబ్లీ నియోజక వర్గాల్లో పరస్పర సహకారానికి కోఆర్డినేటర్లు
- ఇప్పటికే పార్టీల వారీగా ఇన్‌చార్జ్‌ల నియామకం
- ఎంపీ అభ్యర్థులకు ఇదొక పరీక్షే
- ఉమ్మడి పశ్చిమలో ఇప్పటి నుంచే అలర్ట్
- వైసీపీ ఎత్తుగడలకు అంతటా చెక్‌పెట్టే వ్యూహం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు, నరసాపురం లోక్‌సభ స్థానాల్లో సగానికి సగంపైగా సీట్లను బీజేపీ, జనసేన అభ్యర్థులే పోటీ చేస్తున్నారు. నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం, పోలవరం, ఉంగుటూరు, కైకలూరు నియోజక వర్గాల నుంచి జనసేన, బీజేపీల అభ్యర్థులు పోటీ పడుతుండగా మిగతా స్థానాల్లో తెలుగుదేశం అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఈ మూడు పార్టీలు కలయిక ఓట్ల సమయంలోనూ తమకు సానుకూలంగా వర్తించాలని ఆ మేరకు ఓటు బదిలీ జరిగి తీరాలని కూట మి భావిస్తోంది. నామినేషన్‌ల పర్వం నేటితో పూర్తి కానుంది. ఇప్పటినుంచే ఇక రోజువారీ నియోజక వర్గాల వారీగా ఓటు బదిలీ ప్రక్రియ పకడ్బందీ వ్యూహం అమలు చేయబోతున్నారు. ఆ మేరకు తెలుగుదేశం నియోజకవర్గాల్లో కోఆర్డినేటర్‌లను నియమించింది. సీనియర్లను అప్రమత్తం చేసింది. బీజేపీ సైతం ఇదేదారిలో కీలక నిర్ణయాలు తీసుకుంటోం ది. జనసేన తమ పార్టీ అభ్యర్థుల కదలికలు, ప్రచారం గమనిస్తూనే ఉంది. చెక్కుచెదరకుండా ఓటుకోసం వ్యూహం. తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి సార్వత్రిక ఎన్నికల్లో 14 అసెంబ్లీ నియోజక వర్గాల్లోనూ, రెండు పార్లమెంటరీ సీట్లలోనూ పోటీకి తలపడుతున్నాయి. ఏలూరు జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు, విభజిత పశ్చిమలో మూడు అసెంబ్లీ స్థానాలు మిత్రపక్షాలు తరపున ఉండగా, మిగతా స్థానాల్లో టీడీపీ బల పరిచిన అభ్యర్థులే పోటీ చేస్తున్నారు. ఎప్పుడైతే మూడుపార్టీల మధ్య అధికారికంగా పొత్తు కుదిరిందో ఆనాటి నుంచే ఓటు చెదరకుండా అధికార వైసీపీ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకునేలా కూటమి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధిపతి పవన్‌కల్యాణ్ ఓటు బదలాయింపు పక్కాగా జరగాలని బహిరంగంగా పిలుపు ఇచ్చారు. ఉంగుటూరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు రెండులక్షలకు మందికి పైగానే ఉన్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ జనసేన ఒంటరిగా పోటీ చేయగా, 11 వేలకు పైగా ఓట్లు లభించాయి. అక్కడ అదే తెలుగుదేశం పార్టీకి 60వేల ఓట్లు దక్కాయి. ఇప్పుడు ఉంగుటూరు నుంచి జనసేన అభ్యర్థి ధర్మరాజు, టీడీపీ, బీజేపీ మద్దతుతో రంగంలో ఉన్నారు. ఈ రెండు పార్టీల కు చెందిన అనుకూల ఓట్లు జనసేన వైపు మళ్ళాలి. ఇంత పెద్దమొత్తంలో ఓట్ల బదలాయింపు జరగాలంటే పార్టీల మధ్య పరస్పర సహకారం తప్పనిసరి. దీన్నే తెలుగుదేశం గమ నించి తమకు ఉన్న బలాన్ని జనసేన అభ్యర్థికి మళ్ళేలా చూడాలి. బీజేపీ ఇప్పటి నుంచే గ్రామగ్రామాన ఇదే పంథాలో పయనించాలి. అప్పుడే ఉమ్మడి అభ్యర్థి అలవోకగా గెలుస్తారన్న అంచనాల్లో కూటమి ఉంది. భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం అసెంబ్లీ స్థానాల్లో జన సేన అభ్యర్థులు బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం అంజిబాబు, నరసాపురం బొమ్మిడి నాయకర్ పోటీ చేస్తున్నందున కూటమిలో టీడీపీ, బీజేపీ ఓట్లు ఆసాంతం బదిలీ కావాల్సిందే. నియోజకవర్గాల వారీగా పరస్పర సమ న్వయంతో పాటు ప్రత్యర్థి పార్టీలు ఎత్తుగడలను చిత్తుచేసేలా అప్రమత్తం కావాల్సిందేనని కూటమి పార్టీల అధినేతలు ఇప్పటికే తమ కేడర్‌కు పిలు పునిచ్చారు. ఎందుకనంటే వచ్చే ఎన్నికల్లో అధికార వైసీపీ ధనబలం, కండబలం ప్రయోగిస్తుందనే అనుమానాలు ఓటర్లలో తాండవిస్తున్నాయి. పోలవరం వంటి నియోజకవర్గాల్లో విస్తీర్ణంలోనూ, ఓటర్ల సంఖ్యలోనూ అత్యధికమే. ఈ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య రెండున్నర లక్షలమందికి పైగానే ఉంది. మారుమూల గిరిజన గ్రామాలు, ముంపు మండలాల్లో కాలి నడకన ప్రయాణించాల్సిన కుగ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి సంక్లిష్ట నియోజకవర్గంలో రాజకీయ వ్యూహం అక్కడ ఓటర్లను ఒప్పించేదిగా నమ్మించేదిగా ఉండాలనేదే ప్రధాన పక్షాల అంతరంగికం. దీన్నిబట్టే ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెట్టడం తాము వేసే ఎత్తుగడలు బయటకు పొక్కకుండా జాగ్రత్త పడడం, కూటమి ప్రత్యర్థి పార్టీలను ఒక కంట కని పెట్టి ఉండడం వంటివి పాటించాలంటూ కూటమి నాయకత్వం కేడర్‌ను అప్రమత్తం చేస్తూనే అభ్యర్థులకు ఈ దిశగా మార్గనిర్దేశం చేస్తున్నారు.

ఓటర్లకు రాజకీయాలు కొత్తేమి కాదు

'ఇంతకు ముందు ఓటర్లు ఎన్నో ఎన్నికలు చూశారు. రాజకీయ పక్షాల పరస్పర పొత్తులను చూశారు. ఎవర్ని గెలిపించాలో వారికి విజ్ఞత ఉంది. పదేపదే వారికి అవగాహన కలిగించేలా ఇప్పటికే స్థానిక నాయకత్వం ఎలాగో ముందు ఉంది. ఒక్క ఓటుగుర్తు విషయంలో కొన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేకించి ఓటర్లకు గుర్తు చేయాల్సి ఉన్నా ఇప్పటికే ఆ మేరకు ఓటర్లు కూడా చైతన్యవంతమైనట్లే కనిపిస్తోంది'.. ఈ తరహా సమాధానమే పార్టీలో ఉన్న సీనియర్ల మధ్య వినబడుతోంది.

ఎంపీ అభ్యర్థుల సంగతేంటి..?

ఇటు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం బలపరిచిన బీసీవర్గాల అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అటు నరసాపురం లోక్‌సభ స్థానంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ పోటీలో ఉన్నారు. వీరిద్దరు గెలుపుతో పాటు అత్యధిక మెజార్టీ పొందాలనుకుంటే అధికార వైసీపీ ఎత్తుగడలను ఓవైపు గమనిస్తూనే ఇంకోవైపు కూటమిలోని పార్టీల నుంచి తమకు అనుకూలంగా ఓటు బదిలీ జరిగేలా జాగ్రత్త పడాల్సి ఉంది. కూటమి ఎంపీ అభ్యర్థులు ఇద్దరికి ఇప్పుడు ఇదే అగ్నిపరీక్ష. వీరిద్దరూ ఒకింత సానుకూలత కలిగిన వ్యక్తిత్వంతో ఉండడంతో ఆ మేరకు పార్టీల మధ్య సమన్వయానికి ప్రత్యక్ష సహకారానికి ముందుండి చర్యలు తీసుకుంటున్నారు. నరసాపురంలో శ్రీనివాసవర్మ, ఏలూరులో మహేష్‌కుమార్ ఇద్దరు అసెంబ్లీ స్థానాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులతో పూర్తి సహకారంతో ఉండడంతో వారికి కలిసొచ్చే అంశంగానే కనిపిస్తోంది. అయినా కూడా ఏలూరు, నరసాపురం స్థానాల్లో ఓటుబదిలీ అత్యంత ముఖ్యంగా భావిస్తున్నారు.

నామినేషన్ల వెల్లువ

- ఎంపీ స్థానానికి 5.. అసెంబ్లీ స్థానాలకు 35
- నేటితో ముగియనున్న గడువు..29 వరకు ఉపసంహరణ గడువు



నామినేషన్ దాఖలు చేస్తున్న కొలుసు పార్థసారథి

ఏలూరు సిటీ/ ఉంగుటూరు/ దెందులూరు/బుట్టాయగూడెం/ నూజివీడు/ కైకలూరు, ఏప్రిల్ 24 : సార్వత్రిక ఎన్నికలల్లో భాగంగా ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్‌ల దాఖలు గడువు బుధవారంతో ముగియనుంది. 25న నామినేషన్ల పరిశీలన, 29వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు స్వీకరిస్తారు. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులను గుర్తులను కేటాయించనున్నారు. కాగా బుధవారం 6వ రోజున జిల్లాలో మొత్తం 40 నామినేషన్లు దాఖలయ్యాయి. ఏలూరు పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబంధించి ఐదుగురు, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి 35 మంది తమ నామినేషన్లను ఆర్వోలకు దాఖలు చేశారు. ఏలూరు పార్లమెంటరీ నియోజక వర్గానికి యువతరం పార్టీ అభ్యర్థిగా గుగులోతు బాబు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా బైరబోయిన మాల్యాద్రి, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా నిట్టా అఖిల్ ధరణీపాల్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా గొడుగుపాటి వీర రాఘవులు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్టా మహేష్‌కుమార్ నామినేషన్లను దాఖలు చేశారు. ఉంగుటూరు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నేకూరి ఆశీర్వాదం, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోట్ల ధర్మరాజు, వైసీపీ అభ్యర్థులుగా పుప్పాల శ్రీనివాసరావు, పుపాల ఆదివల్లి రమణి తమ నామినేషన్లు దాఖలు చేశారు. దెందులూరు ఉంచి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నూతి రవీంద్ర గౌడ్, నూతి నాగరాజు, పచ్చిగొళ్ళ జాన్ ధర్మరాజు, చెరుకూరి శ్రీరామ్‌కుమార్, వైసీపీ అభ్యర్థులుగా కొఠారు రామచంద్ర రావు, కొఠారు అబ్బయ్య చౌదరి, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆలపాటి నరసింహమూర్తి నామినేషన్ వేశారు. ఏలూరు నుంచి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా అల్లూరి సత్యనారాయణ రాజు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా అందుగుల రతన్‌కాంత్, ఇండిపెండెంట్‌గా రాజనాల శ్రీనివాసరావు నామినేషన్‌లు దాఖలు చేశారు. పోలవరం నుంచి వైసీపీ అభ్యర్థులుగా తెల్లం రాజ్యలక్ష్మి, తెల్లం బాలరాజు, జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజు, ఇండిపెండెంట్‌గా కొవ్వాసు జగదీశ్వరి నామినేషన్ వేశారు. చింతలపూడి నుంచి టీడీపీ అభ్యర్థులుగా సొంగా రోషన్‌కుమార్, సొంగా ఇసాక్ రాజ్, ఇండిపెండెంట్‌లుగా తొర్లపాటి శ్రీనివాసరావు, వెంపా దుర్గారావు, కలపాల ప్రసాద్, కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్నమట్ల రాకడ ఎలీజా తమ నామినేషన్లు దాఖలు చేశారు. నూజివీడు తెలుగుదేశం అభ్యర్థిగా కొలుసు పార్థసారథి నామినేషన్ పత్రాలను ఆర్వో వై.భవానీ శంకరికి అందించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఏలూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ర్యాలీలో పాల్గొని పాల్గొని సంఘీభావం తెలిపారు. ఇండిపెండెంట్‌లుగా పాము రవీంద్రనాథ్, చలిగంటి వెంకటేష్, కాంగ్రెస్ అభ్యర్థిగా మరీదు కృష్ణ తమ నామినేషన్లు దాఖలు చేశారు. కైకలూరు బీజేపీ అభ్యర్థిగా కామినేని శ్రీనివాస్, ఇండిపెండెంట్‌లుగా గునుకుల నారాయణ, తిరువీధుల శారద, బొడ్డు కిరణ్‌కుమార్, వైసీపీ అభ్యర్థులుగా తిరువీధుల శారద, దూలం నాగేశ్వరరావు, దూలం వీరకుమారి తమ నామినేషన్లును దాఖలు చేశారు.

చింతమనేనికి బీ ఫామ్ అందించిన చంద్రబాబు



పెదవేగి, ఏప్రిల్ 24 : దెందులూరు నియోజక వర్గం నుంచి కూటమి తరపున టీడీపీ అభ్యర్థిగా చింతమనేనికి ప్రభాకర్‌కు బుధవారం టీడీపీ అధి నేత చంద్రబాబు నాయుడు బీ-ఫామ్ అందించారు. చింతమనేనికి మంగళవారం రాత్రి చంద్రబాబు ఫోన్ చేసి బుధవారం శ్రీకాకుళం వచ్చి బీ-ఫామ్ తీసుకెళ్ళమని సమాచారం ఇచ్చారు. దీంతో బుధవారం ఉదయం హుటాహుటీన శ్రీకాకుళం వెళ్లి పార్టీ అధినేత నుంచి పార్టీ బీ-ఫామ్ అందుకున్నారు. దీంతో కొద్దిరోజులుగా టిక్కెట్ చింతమనేనికి వస్తుందా లేక పొత్తులో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి (గారపాటి చౌదరి)కి దక్కుతుందా అన్న ఉత్కంఠకు పూర్తిగా తెర పడింది.

77,215 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు : జేసీ

ఏలూరు సిటీ, ఏప్రిల్ 24 : ఏలూరు జిల్లాలో నేటి వరకు 6,222 మంది రైతుల వద్ద నుంచి రూ.161 కోట్ల విలువ చేసే 77,215 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు జేసీ లావణ్యవేణి తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు 12వేల 695 మంది రైతులకు చెందిన 1,06,056 మెట్రిక్ టన్నుల ధాన్యం నమోదు చేసుకున్నారన్నారు.

31 మంది గైర్హాజరు

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 : డీఎల్ఎడ్ సెమిస్టర్ పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన మూడో సెమిస్టర్ పరీక్షకు జిల్లాలో 63 మంది విద్యార్థులకు 60 మంది, మొదటి సెమిస్టర్ పరీక్షకు 50 మందికి 48 మంది హాజరయ్యారని డీఈవో అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. టీసీసీ పరీక్షల్లో భాగంగా జరిగిన డ్రాయింగ్ లోయర్‌గ్రేడ్ పరీక్షకు జిల్లాలో 33 మందికి 15 మంది, హయ్యర్‌గ్రేడ్ పరీక్షకు 11 మందికి 8 మంది హాజరయ్యారు.

పోలవరం ప్రాజెక్టు నా తొలి లక్ష్యం

- పక్కా ప్రణాళిక.. ప్రజామోదంతోనే చర్యలు
- కూటమి అభ్యర్థి మహేష్‌కుమార్ యాదవ్

(ఏలూరు, ఆంధ్రజ్యోతి, ప్రతినిధి):

ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో ప్రధాన రాజకీయ పక్షాల నుంచి విద్యావంతులు, యువకులు అభ్యర్థులుగా పోటీకి దిగుతున్నారు. ప్రత్యేకించి డెల్టా, మెట్టతో సమిళతమైన ఈ నియోజకవర్గంలో ఓటర్లు చైతన్యవంతులే. ఆదినుంచి పోరాటాలకు ఈ ప్రాంతం నెలవు. దీనికి తోడు రాజకీయ చైతన్య వీచికలు ఇక్కడ బలంగా ఉంటాయి. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో ఈ లోక్‌సభ స్థానం సీన్ మారినట్లే కనిపిస్తోంది. బీసీ వర్గాలకు చెందిన ప్రధానపక్షాల అభ్యర్థులు ఇక్కడ ఢీకొంటున్నారు. కూటమిపక్షాన విద్యావంతుడైన పుట్టామహేష్ కుమార్ యాదవ్ తొలిసారిగా పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో తాను కొత్త అయినా సేవా కార్యక్రమాలు తనకేమి తొలిసారి కాదని ఆయన చెబుతూనే ఏలూరు లోక్‌సభ స్థానంలో అరుదైన అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, మెట్ట సస్యశ్యామలం కావడానికి విద్యావంతులకు ఉపాధి కల్పించడానికి మెరుగైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి వీలుగానే తాను పోటీకి దిగాల్సి వస్తోందని ప్రకటించారు. ఇప్పటికే నియోజక వర్గాల్లో పర్యటించడం, సామాన్య ప్రజల బాగోగులను గమనించడం, వృద్ధులకు పలుకరించడం, విద్యావంతులను అభినందించడం వంటి లోతైన విశ్లేషణతో ముందుకు సాగుతుండడం కూటమికి కలిసొచ్చే అంశంగా వీరంతా భావిస్తున్నారు. తాను గోదావరి జిల్లాలకు తెలిసి ఉన్నవాడినని అందరు అభిమానించే విధంగా కష్టించి పనిచేస్తానని ఆయన ముందు నుంచి చెబుతూనే వచ్చారు. తన ప్రధాన రాజకీయ ప్రత్యర్థి కంటే తాను ఏ విధంగా ముందు వరుసలో ఉంటానో ప్రతి బహిరంగ సభలోనూ ప్రజలకు వివరిస్తున్నారు. తనను గెలిపిస్తే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తానని చెబుతున్నారు. ఎత్తిపోతల విషయంలోనూ ఇప్పటివరకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదని చెబుతూనే ఇన్నాళ్ళపాటు ఇదంతా వెనుకబడి పోవడా నికి రైతులు సర్వనాశనం కావడానికి, నష్టాల పాటు కావడానికి పాలక వైసీపీయే కారణమని గణాంకాల సహా దుయ్యబడుతున్నారు. పోలవరంతో సహా మిగతా ఎత్తిపోతల పథకాలు పూర్తిచేస్తే మెట్టప్రాంతాల్లో లక్షల ఎకరాలకు నీరు అందుతుందని, ఇదే తరుణంలో దక్షిణాసియాలోనే మంచినీటి సరస్సు కొల్లేరు ప్రక్షాళన తన లక్ష్యం కూడానని, ఇంజినీర్ అయిన మహేష్ చెబుతున్నారు. నియోజకవర్గ అంశాలపై చిట్‌చాట్‌గా మాట్లాడుతున్నప్పుడు ఈ విషయాలను మహేష్ నేరుగానే స్పష్టీకరిస్తున్నారు.



నూజివీడులో బుధవారం టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్

నేడు గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షలు

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 : ఏపీ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు ఈ నెల 25న నిర్వహించనున్న పరీక్షలకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు డీఈవో అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలల్లో 5,6,7,8 తరగతుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఆర్జేసీ పరీక్ష గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని, జిల్లాలో ఈ పరీక్షకు మొత్తం 2,185 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఆర్జేసీ/ ఏపీఆర్డీసీ పరీక్షలకు ఇంటర్మీడియట్‌కు 1908 మంది, డిగ్రీ కోర్సులకు 66 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ రెండు పరీక్షలకు జిల్లా మొత్తానికి ఏలూరు నగరంలో 10 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష హాల్‌టిక్కెట్‌తో గంటముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. బ్లాక్ లేదా బ్లూ కలర్ బాల్ పాయింట్ పెన్‌తో మాత్రమే జవాబులను బబుల్ చేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు అందజేసే ఫొటో అటెండెన్స్ షీట్‌లో ఏవైనా తప్పులుంటే ఆ విషయాన్ని వెంటనే ఇన్విజిలేటర్‌కు తెలపాలన్నారు.

నెల్లూరులో రోడ్డు ప్రమాదం

ముగ్గురి మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు..
- నెల్లూరు ఆస్పత్రిలో చికిత్స
- అంతా ఏలూరు జిల్లా వాసులే

8



జగన్మాయ

కైకలూరు కొల్లేరే!



• నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం • బెదిరింపులు, దౌర్జన్యాలు • ఇసుక మాఫియా

కైకలూరు నియోజకవర్గ అభివృద్ధికి వైసీపీ నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.. అభివృద్ధి ఊసే లేదు. అక్రమాలకు మాత్రం అంతులేదు. కొల్లేరు రెగ్యులేటర్ ఏర్పాటు చేస్తామని స్వయంగా జగన్ ఇచ్చిన హామీ గాలికొదిలేశారు. కొల్లేరు అభయారణ్యం పరిధిలో 10 కిలో మీటర్ల పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు ఎమ్మెల్యే కుమారులు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి ముందుంచారు. కొల్లేరులో చెరువుల అక్రమ సాగుపై ఆరా తీసిన అధికారిని బదిలీ చేశారు. కైకలూరులో సాగుదారులను బెదిరించి వంద ఎకరాల చెరువు తక్కువ మొత్తంతో బలవంతంగా లీజుకు తీసుకున్నారని, నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల ఆగడాలకు అంతులేదని, ప్రశ్నిస్తే కేసులతో భయపెడుతున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. - కైకలూరు

కొల్లేరు రెగ్యులేటర్ ఎక్కడ జగనన్నా..



ప్రతిపక్ష నాయకుడి హోదాలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో కొల్లేరు ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత రూ.470 కోట్లతో అంచనా వేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఐదేళ్లు గడిచినా అతిగతీ లేదు. నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన తాగునీటి ఎద్దడిని పట్టించుకోలేదు. జల జీవన్ పథకంలో కూడా తాగునీరు అందించలేకపోయారు.



కొవ్వెర్ల కోరుకొల్లు మార్గంలో అప్రోచ్ రోడ్డు లేని వంతెన

నియోజకవర్గం ఐదేళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. అవినీతి, దౌర్జన్యాలు, మాటల గారడీకే పరిమితం. తాగునీటి కోసం అల్లాడుతున్న ప్రజలను పట్టించుకోకపోవడమే గాక కేంద్రం ప్రవేశపెట్టిన జల జీవన్ మిషన్ పథకం ఇంటింటికి ఉచిత మంచినీటి కనెక్షన్ ద్వారా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు. మండవల్లిలో రూ.75 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా నూతనంగా పైపులైన్లు నిర్మాణం అటకెక్కించారు. గ్రామాల్లో రహదారులు నిర్మాణంలో వెనుకబడిపోయారు. గత ప్రభుత్వంలో వేసిన రోడ్లే తప్ప వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడక్కడ మాత్రమే రోడ్లు వేశారు.

కోరుకొల్లు క్యాంపెల్ కాలువపై, ఆవకూరు, కోరుకొల్లు సరిహద్దులో ఉన్న పెదలంక డ్రైన్‌పై వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో 15 ఏళ్ల కిందట కొత్త వంతెన నిర్మించారు. దానికి ఇప్పటికీ అప్రోచ్ రోడ్డు వేయ లేదు. కలిదిండిలో వ్యవసాయ రైతుబజారును టీడీపీ ప్రభుత్వంలో 70 శాతం పూర్తి చేసినా ఈ ప్రభుత్వం అసంతృప్తిగానే వదిలివేసింది. పెద లంక డ్రైన్ నిర్మాణం అభివృద్ధి లేక ఈడేపల్లి, పెదగొన్నూరు రైతుల పొలాల నీరు కిందకు వెళ్లకపోవడంతో కనీసం సాగు చేసుకునే పరిస్థితి లేదు. పేదల ఇళ్ల స్థలాలకు భూముల సేకరణలో వైసీపీ నేతలకు కోట్ల రూపాయల అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. కైకలూరులో

కొల్లేరు గ్రీన్‌జోన్‌కు ముప్పు

కొల్లేరు అభయారణ్య పరిధిలో పది కిలోమీటర్ల మేర ఎలాంటి కర్మాగారాల ఏర్పాటుకు అనుమతి లేదు. కానీ ఫ్యాక్టరీల ఏర్పాటుకు అనుమతుల కోసం ఎమ్మెల్యే కుమారులు సీఎం జగన్‌కు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరులో చేపల చెరువుల అక్రమ తవ్వకాలను అడ్డుకున్న ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్‌ను బదిలీ చేయించారు.

ఎమ్మెల్యే మాట కాదని ఎవరైనా గ్రామాల్లో వ్యతిరేకిస్తే ప్రభుత్వ పథకాల్లో కోతలు పెడుతున్నారని వాపోతున్నారు.

ప్రశ్నిస్తే కేసులు ఎదుర్కొవలసివస్తుందని అవినీతిపై తమకు తెలియదన్నట్లు ప్రజలు గుంభనంగా వ్యవహరిస్తున్నారు.

50 మంది రైతులు లీజుకు చేస్తున్న వంద ఎకరాల చేపల చెరువును ఎమ్మెల్యే తనయుడు బలవంతంగా తీసుకున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రధానమైన ఆక్వాసాగుకు పూర్తిగా మొండిచెయ్యి చూపించారు. యూనిట్ విద్యుత్ రేట్లను రూ.3.80పైసలకు పెంచడమే గాక గత ప్రభుత్వంలో వినియోగించుకున్న విద్యుత్ వాడకానికి సైతం కోట్లలో వసూలు చేస్తున్నారు.

నెరవేరని హామీలు

- కలిదిండిలో నూతన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటుకు కనీస ప్రయత్నాలు జరగలేదు.
- ముదినేపల్లి మండలంలో ధాన్యం నిల్వ చేసుకునేందుకు గోదాములు అందుబాటులో లేవు. 24వేల ఎకరాల్లో దాదాపు 600టన్నుల ఉత్పత్తి నిల్వ సామర్థ్యం లేక రైతులు ఇబ్బందులు గురవుతున్నారు.
- ముదినేపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ఊసే ఎత్తలేదు.
- కైకలూరు నియోజకవర్గంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున



పేరూరు వద్ద కూలిన పోల్‌రాజ్ డ్రైన్‌పై వంతెన

ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు వినతులు పట్టించుకోలేదు.

- పేరూరులో పోల్‌రాజ్ మెయిన్‌డ్రైన్‌పై వంతెన కూలి 3సంవత్సరాలు అయినా నిర్మాణం జరగలేదు. 3కోట్లతో ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు కాలేదు.
- మండవల్లిలో తరుగుమూలలో 120మందికి ఇళ్ల స్థలాలు మెరక చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. నాలుగున్నరేళ్లుగా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు.
- మండవల్లి మండలంలో రెండో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన భవనాలు, ఇతర సామగ్రి, మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారు.
- కైకలూరులో పార్కు ఏర్పాటు, పీహెచ్‌సీలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు, 50 పడకల ఆసుపత్రి హామీలు నెరవేరలేదు.
- కైకలూరును పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారుస్తామన్న హామీ ఒక్క అడుగు ముందుకు వెళ్లలేదు.
- పెదలంక డ్రైన్‌పై గరిసేపూడి వద్ద పాతరెగ్యులేటర్ పాడైపోవడంతో కొత్త రెగ్యులేటర్ నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదు.

రైతుబజారు లేక ఇక్కట్లు



కలిదిండిలో రైతుబజారు లేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. పడమటిపాలెం, పరసావానిపాలెం, ఎస్సార్పీ అగ్రహారం, వెంకటాపురం గ్రామాల్లో కూరగాయలు, ఆకుకూరలు పండించే రైతులు వాటిని అమ్ముకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. దూరప్రాంతాలకు తీసుకువెళ్లి అమ్ముకోవాల్సి వస్తోంది.

ముచ్చు నాగమల్లేశ్వరరావు, కూరగాయల వ్యాపారి

వంతెనపైకి మార్గం లేదు



కోరుకొల్లు వద్ద పెదలంక డ్రెయిన్‌పై నిర్మించిన ఆవకూరు వంతెనకు అప్రోచ్ రోడ్డు లేదు. ఎన్నో సంవత్సరాలుగా అవస్థలకు గురవుతున్నాం. శిథిలావస్థకు చేరిన వంతెనపై రాకపోకలతో భయాందోళనకు గురవుతున్నాం. వంతెన నిర్మించి పదేళ్ళు గడిచినా నిరుపయోగంగా మారింది.

- కేశిరెడ్డి బలరాం

పెదలంక డ్రెయిన్ అభివృద్ధి చేయాలి



పెదలంక మేజర్ డ్రెయిన్ దిగువన ముంపు నివారణకు దర్శిపూడి యూటి (అండర్ టన్నెల్) అభివృద్ధి చేయాలి. ఐదేళ్లుగా ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రత్యామ్నాయంగా నిడమర్రు వద్ద రూ.40కోట్లతో రెగ్యులేటర్ నిర్మాణానికి నాయకులు హామి ఇచ్చి నేటికి దాని పనులు ప్రారంభించలేదు.

- రెడ్డి నాగరాజు, స్తంభంచెరువు

ఒక నియోజకవర్గం..

రెండు జిల్లాలు

ఉంగుటూరు, గోపాలపురం ప్రత్యేకం



ఏలూరు జిల్లాలోని రెండు నియోజకవర్గాలు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో కూడా ఉన్నాయి. పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిపదికన జిల్లా విభజనతో ఉమ్మడి జిల్లా మూడు ముక్కలైంది. గోపాలపురం నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో కలిసింది. ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గంలోని గణపవరం మండలం పశ్చిమగోదావరి జిల్లాలో విలీనమైంది. దీంతో ఈ నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులు రెండు జిల్లాల్లో ప్రచారం చేయాల్సి ఉంది.

ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గంలో ఉంగుటూరు, భీమడోలు, నిడమర్రు, గణపవరం మండలాలు ఉన్నాయి. జిల్లాల విభజనతో ఈ నాలుగు మండలాలు ఏలూరు జిల్లాలోనే ఉన్నాయి. గణపవరం మండల ప్రజల విజ్ఞప్తి మేరకు 2022 నవంబరు 10న గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలోకి విలీనం చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో గణపవరం మండలం ఉంగుటూరు నియోజకవర్గమైనా పశ్చిమగోదావరి జిల్లాలోకి కలసింది. మండలంలో 64,963 మంది జనాభా కాగా 51,895 మంది ఓటర్లు ఉన్నారు.

గోపాలపురం నియోజకవర్గంలో గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాలు ఉన్నాయి. ఇందులో గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాలు జిల్లాల విభజనలో తూర్పుగోదావరి జిల్లాలోకి మారాయి. ఒక్క ద్వారకాతిరుమల మండలం మాత్రం ఏలూరు జిల్లాలోనే ఉండి పోయింది. ద్వారకాతిరుమల రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కావడంతో ఈ మండలాన్ని టెంపుల్ సిటీగా పిలుస్తారు. ఈ మండలంలో 68,989 మంది జనాభా కాగా 57,910 మంది ఓటర్లు ఉన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందుతున్న ద్వారకాతిరుమల మండలం తూర్పుగోదావరి జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడంతో ఈ మండలాన్ని జిల్లాల విభజన సమయంలోనే ఏలూరు జిల్లాలోనే ఉంచారు. ఇక్కడ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ మండలం ఏలూరు జిల్లాలోనే ఉండి పోయింది. అయితే గోపాలపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యే పోటీ చేసే అభ్యర్థులు రెండు జిల్లాలో తమ ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలి. - ఏలూరు సిటీ

ఎన్నికల ఉపాధి..!

కూలీలకు ఒకరోజు మస్తరు
వైసీపీ జనసేకరణ సిత్రం



వైసీపీ అభ్యర్థి నామినేషన్‌కు తరలి వెళుతున్న ఉపాధి కూలీలు



పోలవరం బంకులో పార్టీ జెండాలతో ద్విచక్ర వాహనాలు

పోలవరం, ఏప్రిల్ 24: వైసీపీ పోలవరం నియోజకవర్గ అభ్యర్థి నామినేషన్‌కు ఆ పార్టీ శ్రేణులు జనసేకరణకు కొత్త ప్రయత్నాలు చేశారు. పోలవరం మండలంలో ఉపాధి హామీ పథకం కూలీలను నామినేషన్ల కార్యక్రమానికి ఆటోలలో తరలించారు. నామినేషన్ కార్యక్రమానికి వచ్చి వెళ్ళినందుకు ఒక్క రోజు పని మస్తరు వేస్తామని, రూ.300, టిఫిన్లు, టీలు, భోజనాలు ఏర్పాటు చేస్తామని ఉపాధి కూలీలను ఆటోలలో తరలించారు. ఈ తతంగంలో ఉపాధి హామీ పథకం మేట్లు, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది కూలీలను తరలించారని స్థానికులు చెబుతున్నారు. పోలవరం మండలం నుండి 50 ఆటోలు, 50 కార్లతో భారీ ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్ళారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ర్యాలీలకు ఆటోలకు కార్లకు తీసుకున్న అనుమతుల పరిమితి దాటి వాహనాలు పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ప్రతి వాహనానికి జెండాలు కట్టి, వాహనాలలో పరిమితికి మించి కూలీలను తరలించారు. ఎన్నికల నిఘా బృందాలు ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. జనసేకరణలో గ్రామ వలంటీర్లు కూడా శక్తివంచన లేకుండా కృషి చేశారు. ప్రగడవల్లి గ్రామానికి చెందిన వలంటీరు నామినేషన్ కార్యక్రమానికి వెళ్లేవారి వాహనాలకు దగ్గరుండి పెట్రోలు కొట్టించి పంపినట్లు స్థానికులు బాహాటంగా చెబుతున్నారు.

జనం తరలింపులో యానిమేటర్లు, ఉపాధి సిబ్బంది

ఏలూరు: అధికార పార్టీ నేతలు యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘి స్తున్నారు. వారికి కొందరు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఉంగుటూరు వైసీపీ అభ్యర్థి గురువారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో జన సమీకరణకు డ్వాక్రా యానిమే టర్లు, ఉపాధి సిబ్బందిని వాడుతున్నారు. యానిమేటర్లపై రాజకీయ ఒత్తిడితో ఇంటింటికి పంపించి నామినేషన్ ర్యాలీ కోసం తరలి రావాలని చెప్పిస్తున్నారు. పెద నిండ్రకొలను, నిడమర్రు, భువ్వనపల్లి, ఛానమిల్లి, క్రొవ్విడి, అడవికొలను, బావాయిపాలెం గ్రామాల యానిమేటర్లపై రాజకీయ ఒత్తిడి ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల ద్వారా ఉపాధి హామీ కూలీలకు నామినేషన్ ర్యాలీకి వెళ్లిన కూలీలకు ఒక రోజు మస్తరు వేస్తామని ఎర వేస్తున్నారు. డి.గోపవరం, అడవికొలను, ఛానమిల్లి, నిడమర్రు, బావాయిపాలెం, క్రొవ్విడి గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు. మరో కొత్త కోణం గ్రామా లలో వలంటీర్లు తమ సెల్‌ఫోనుల ద్వారా జగనన్న కాలనీ లబ్ధిదారులకు వైసీపీ అభ్యర్థి వాయిస్ రికార్డింగ్‌లు పెడుతున్నారు. వలంటీర్లతో బలవంతంగా వైసీపీ ప్రచారం చేయిస్తున్నారని పలువురు చెబుతున్నారు.

పోడూరు రామాలయానికి రూ.10 లక్షలు !

ఆచంట ఎమ్మెల్యే హామీ
సోషల్ మీడియాలో హల్‌చల్

ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఎన్నికల ప్రచారంలో రామాలయానికి రూ.10లక్షలు ఇస్తానని చెప్పి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ బుధవారం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరంగనాథరాజు మంగళవారం సాయంత్రం పోడూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పోడూరు శివారు పూజారివారి గర్వు వెళ్లి అక్కడ నిర్మాణం చేపట్టబోయే రామాలయానికి ఆయన రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారని కలకలం రేగింది. స్థానికులకు ఓట్లు కోసం ప్రలోభానికి గురి చేయడమేనంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దీంతో టీడీపీ నాయకులు ఎన్నికల నియమావళి అతిక్రమించారని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నారు. - పోడూరు

కోడ్ పట్టించుకోండి..



ఎన్నికల నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న అధికారులే నిబంధనలు పట్టించుకోవడం లేదు. ఎన్నికల షెడ్యూలు విడుదలతో కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత నుంచి రాజకీయ నాయకుల ఫొటోలు, బోర్డులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. పోలవరం మండల పరిషత్ ఏర్పాటు చేసిన బోర్డుపై ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఫొటోలు ఉన్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. - పోలవరం

బాల నేత !



నేటి బాలలే.. రేపటి పౌరులు అందరికీ తెలిసిందే. పాఠశాల విద్యార్థులే ప్రస్తుత రాజకీయ నేతలు.. సాధారణ ఎన్నికల్లో కనిపిస్తున్న చిత్రమిది. పాఠశాలకు సెలవులు ఇవ్వడంలో రాజకీయ నేతలు విద్యార్థులను కూడా వదలడం లేదు. నామినేషన్ల ర్యాలీకి నేతలు జనాన్ని సమీకరిస్తున్నారు. ఒక బాలుడికి మోటార్ సైకిల్ అందుబాటులో ఉండడంతో రాజకీయ పార్టీ టోపీ తగిలించుకుని ఇదిగో ఇలా బంక్‌లో పెట్రోలు కొట్టించుకుని సిద్ధమయ్యాడు. - పోలవరం

ఎవరైనా.. పిలిస్తే చాలు..!



ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉంటున్న అభ్యర్థులు, నాయకులను ఎవరు ఏ కార్యక్రమానికి పిలిచినా వెళ్లాల్సిందే. వారి ప్రచారానికి ఈ కార్యక్రమాలు బ్రేకులు వేస్తున్నాయి. అసలే ఎన్నికల సమయం. తమ పార్టీ వారు కాకపోయినా సరే ఎవరైనా ఏదైనా కార్యక్రమానికి ఆహ్వానిస్తే పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఆ కార్యక్రమాలకు వెళ్లి కాసేపు గడుపుతున్నారు. వెళ్లకుంటే ఓట్లు వేయరనే భయం వారిని వెంటాడుతుంది. దీనితో ప్రచారాన్ని పక్కనబెట్టడం లేదు కానీ వెళ్లిన చోటే సొంత పని కూడా చేసుకుంటున్నారు. ఫంక్షన్లలో పాల్గొనే వారినందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎక్కువసేపు గడిపి పనిలో పనిగా తమకు ఓటు వేయాలని అభ్యర్థించి మరీ వెళుతున్నారు. కార్యక్రమాలకు ఆహ్వానం లేకున్నా అభ్యర్థులు వెళ్లి ఆశీర్వచనం ఇవ్వడంతో పాటు ప్రచారం కూడా చేసుకోవచ్చు. - ముదినేపల్లి

పోలింగ్ ఏజెంట్లే కీలకం



ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో అభ్యర్థుల తరఫున పరిశీలనకు కూర్చునే ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం. అభ్యర్థులు నెలల తరబడి నిర్వహించిన ప్రచారం, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పడిన కష్టానికి ఫలితం ఇచ్చేది పోలింగ్ కేంద్రమే. అటువంటి కేంద్రంలో పోలింగ్ సక్రమంగా జరుగుతుందా? లేదా అన్నది గమనించడం, బోగస్ ఓట్లు పడకుండా ఓటేయడానికి వచ్చిన వారిని నిశితంగా పరిశీలించడం ఏజెంట్ల పని. గుర్తింపు పొందిన, రిజిష్టర్డ్ పార్టీలు, స్వతంత్ర్య అభ్యర్థుల తరఫున ప్రాధాన్యత క్రమంలో ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల్లో కూర్చుంటారు. పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతీ కదలిక ఏజెంట్ నిశితంగా పరిశీలించాలి. ఏ మాత్రం అనుమానం వచ్చినా ఏజెంట్ తన అభ్యంతరాన్ని ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు. ఎంతో కీలకమైన ఈ ఏజెంట్‌గా అభ్యర్థులు తమకు ఎంతో నమ్మకమైన వారిని కూర్చొబెడతారు. ఏజెంట్ ఏ మాత్రం తప్పు చేసినా ఆ పార్టీ అభ్యర్థికి నష్టమే. - ముదినేపల్లి

సెంటిమెంట్

గోమాతకు నమస్కరించి..



నామినేషన్‌కు బయల్దేరి వెళ్లిన కొలుసు పార్థసారథికి నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గోమాత ఎదురురావడంతో సారథి గోమాతకు నమస్కరించారు. గోమాత ఆశీర్వాదం తీసుకుని, సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వై.భవానీశంకరికి తన నామినేషన్ పత్రాలు అందజేశారు. వెనుకబడిన వర్గం నుంచి అదీ గోసంరక్షణ ప్రధానంగా ఉండే వర్గం నుంచి వచ్చిన కొలుసు పార్థసారథికి గోమాత ఎదురురావడం శుభపరిణామంగా భావించారు. ఆయన గోమాత ఆశీర్వాదం తీసుకున్నారు.

ఇటీవల ఇదే సామాజికవర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నామినేషన్ సమయంలో కూడా ఆవు ఎదురురావడం, ఆయన సైతం గోమాతకు నమస్కరించడం విశేషం. వారి సామాజికవర్గం ప్రధానంగా శ్రీకృష్ణుని, ఆవును కొలుస్తారు. గోమాత వారికి ఎదురురావడం నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. - నూజివీడు

ఈశాన్యం నుంచి ప్రచారం..

కామినేని శ్రీనివాస్ సెంటిమెంట్



ముహూర్తం చూసుకుని నామినేషన్‌పై సంతకం చేస్తున్న కామినేని శ్రీనివాస్

ఎన్నికల్లో నాయకులు విజయం సాధించాలని తన సెంటిమెంట్‌ను ఆధారం చేసుకుని ప్రణాళిక రూపొందిస్తూ ఉంటారు. ఏ దిశ నుంచి ప్రచారం ప్రారంభిస్తే కలిసివస్తుంది ఏ సమయానికి ఏ పని చేస్తే విజయం వరిస్తుందో పండితులను ఆశ్రయిస్తారు. కైకలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఎన్నికల ప్రచారాన్ని, నామినేషన్ ప్రక్రియను ముహూర్తం చూసుకుని ప్రారంభించారు. నియోజకవర్గానికి తూర్పున, ఈశాన్యంలో ఉన్న కైకలూరు మండలం ఆలపాడు వినాయకస్వామి ఆలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ఎన్నికల ప్రచారానికి పండితులచే ముహూర్తాలు పెట్టించుకున్నారు. ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్ దాఖలు సమయంలోనూ ఆయన ముహూర్తబలం చూసుకున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఉదయం 11 గంటల తరువాత నామినేషన్ వేయవలసి ఉండగా ముహూర్తబలం ఉదయం 10.48నిమిషాలకు ఉండడంతో ఆ సమయానికి ముందే ఆర్వో కార్యాలయానికి చేరుకుని కచ్చితంగా 10.48 నిమిషాలకు నామినేషన్ పత్రాలపై సంతకం చేసి 11.15 నిమిషాలకు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. సెంటిమెంట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణ ప్రారంభించడంతో కైకలూరు నియోజకవర్గంలో చర్చనీయంశంగా మారింది. - కైకలూరు

ఇదీ సంగతి !

సైకిల్ లేకుండా తొలి ఎన్నికలు



తెలుగుదేశం పార్టీకి నరసాపురం కంచుకోట. 1983 నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఆ పార్టీ పోటీ చేస్తూ వస్తున్నది. ఉప ఎన్నికలతో కలిసి మూడు సార్లు మినహా ప్రతిసారి ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. అలాంటి నియోజకవర్గంలో తొలిసారి సైకిల్ గుర్తులేకుండా ఎన్నికలు జరుగుతున్నాయి. పొత్తులో భాగంగా ఈ సీటు జనసేనకు వెళ్లింది. 1983, 85లో జోగయ్య విజయం సాధించారు. తరువాత 1986 నుంచి 2009 వరకు ప్రతి ఎన్నికల్లోనూ ఇక్కడ తెలుగుదేశం జెండానే ఎగిరింది. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం తరువాత కొత్తపల్లి టీడీపీకి రాజీనామా చేసి చిరంజీవి పక్షాన చేరారు. ఆ ఎన్నికల్లో టీడీపీ తరుపున బొమ్మిడి నారాయణరావు పోటీ చేసి ఓడిపోయారు. ఇక 2012 ఉప ఎన్నికల్లో టీడీపీ తరుపున డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ పోటీ చేసి ఓటమి చెందారు. 2014 ఎన్నికల్లో బండారు మాధవనాయుడు గెలిస్తే, 2019 ఎన్నికల్లో మళ్లీ బండారు పోటీ చేసి ఓటమి చెందారు. ఈ మూడు ఎన్నికలు మినహా ప్రతిసారి సైకిలే దూసుకుపోతూ వచ్చింది. ఇలాంటి కంచుకోటను అధిష్ఠానం వదులుకోదని టీడీపీ శ్రేణులు భావించారు. అయితే పొత్తులో భాగంగా సీటును జనసేనకు త్యాగం చేయాల్సి వచ్చింది.

- నరసాపురం

తెలుసుకుందాం..

బైండోవర్ అంటే ..



ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తరచూ వినిపించే మాట బైండోవర్.. అనగా బాండ్ ఫర్ గుడ్ బిహేవియర్. ఎన్నికల జరుగుతున్న సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై అధికారులు ప్రత్యేక నిఘా పెడతారు. అలాగే గొడవలు సృష్టించే వారు, రౌడీషీటర్లు, బెల్టు దుకాణ దారులు, ముఖ్యంగా అసాంఘిక శక్తులపై నిఘా ఉంచుతారు. ఎన్నికల సమయంలో పలానా వ్యక్తుల వలన సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని గ్రహిస్తే అతడి చర్యలు అనుమాన స్పదంగా ఉన్నాయని రుజువైతే పోలీసులు బైండోవర్ చేస్తారు. అటువంటి వారిని తహసీల్దార్, ఆర్డీవో ఎదుట హాజరుపరుస్తారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక చర్యలు చేయబోమని బాండ్ పేపర్ మీద రాతపూర్వకంగా హామీ తీసుకుంటారు. అలా బైండోవర్ అయిన వ్యక్తి ఆ రోజు నుంచి సంవత్సరం పాటు ఎలాంటి నేరాలకు పాల్పడకూడదు. అలా పాల్పడితే ఇచ్చిన బాండ్ ఎంత మొత్తం నగదు నమోదు చేసి ఉంటారో అంత మొత్తం జరిమానా చెల్లించాలి. అలా చెల్లించకపోతే నేరంగా పరిగణిస్తారు. అతడిపై ఐపీసీ సెక్షన్లు 106, 107, 108, 110 కింద కేసు నమోదు చేస్తారు. అలాగే రెండు అంత కన్న ఎక్కువ సార్లు బైండోవర్ అయితే రౌడీషీట్ నమోదు చేసే అవకాశం ఉంది. అక్రమంగా పోలీసులు బైండోవర్ పెట్టారని ఎవరైనా భావిస్తే హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసుకోవచ్చు.

-గణపవరం

అధికారి మాట



అధికారులతో సమీక్ష చేస్తున్న డీఆర్వో ఉదయ భాస్కరరావు

పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవాలి : డీఆర్వో

భీమవరం టౌన్, ఏప్రిల్ 24 : అర్హులైన ప్రతీఒక్కరు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు తెలిపారు.బుధవారం వివిధ శాఖల అధికారులతో డీఆర్వో సమీక్షించారు. వివిధ శాఖలలో పనిచేస్తూ వచ్చేనెల 13న ఓటు వేయడానికి వీలుకాని ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ నమోదు చేసుకొని వచ్చేనెల 6,7,8 తేదీలలో ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామన్నారు. 85 సంవత్సరాలు వయసు దాటిన వారు, 40 శాతం వికలాంగత్వం కలిగిన వారు హోమ్ ఓటింగ్‌కు అర్హులని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 1,113 మంది హోమ్ ఓటింగ్‌కు నమోదు చేసుకున్నామన్నారు. అత్యవసర సేవలు అందించు వివిధ శాఖల ఉద్యోగులు పోలింగు రోజు డ్యూటీలో వున్న అత్యవసర సర్వీసులో పనిచేయు 33 శాఖలకు చెందిన ఉద్యోగులకు, అధికారులకు పోస్టల్ ఓటింగు సౌకర్యం కల్పించామన్నారు. వారు ఫారం- 12డి దరఖాస్తును రిటర్నింగ్ అధి కారికి అందచేసి రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో వచ్చేనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకొనవచ్చునని తెలిపారు. జిల్లా సీప్ నోడల్ అధికారి జి.సి.హెచ్ ప్రభాకర్, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు, ఆర్టీసీ ఏవో గీతావాణి, ఎక్సైజ్, పోలీస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు 5న ప్రత్యేక సెలవు ఇవ్వాలి

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 : ఎన్నికల విధుల్లో వున్న ప్రతీ ఉద్యోగీ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని ఏపీ ఎన్జీవోల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.శ్రీనివాస్, ఎన్.రామారావు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులందరూ ఫారం-12ని జమచేయడానికి ఈనెల 26 గడువు తేదీగా నిర్ణయించినందున ఎన్నికల సిబ్బంది అందరూ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు దరఖాస్తులను అందజేసి ఓటుహక్కు వినియోగించు కోవాల న్నారు. పోస్టల్ బ్యాలెట్‌ను విని యోగించుకునేందుకు ఉద్యోగులందరికీ మే 5న ప్రభుత్వం స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రకటించాలన్నారు. ఏ నియోజక వర్గంలో వున్నా ప్రస్తుతం పనిచేస్తున్న నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే ఓటు వేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లను అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వో కార్యాలయాల్లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

FLATS FOR SALE
నిడదవోలు, గాంధీనగర్, లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్స్ ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ E/F అమ్మకమునకు కలవు, నో బ్రోకర్స్, కాంటాక్ట్ నెం: 9441037735.
Ajd:177179

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్లకు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

గోదావరి తీరాన కొలువైన కొవ్వూరు పట్టణం ఆధ్యాత్మిక వాతావరణానికి నెలవు. కొవ్వూరు అఖండ గోదావరి పుట్టుకకు కారణమైన గోష్పాద క్షేత్రం, తదితర క్షేత్రాలతో ఎంతో పవిత్రత కలిగి ఉంది. గోష్పదక్షేత్రంలో వివిధ దేవతామూర్తుల ఆలయాలు భక్తులకు ఆధ్యాత్మిక భావాన్ని పంచుతాయి. ఈ ప్రాంతంలో చెరకు, అరటి, వరి పంటలతో పాటు పసుపు, కంద వంటి వాణిజ్య పంటలు పండిస్తారు. ఇక్కడ ఉన్న వివిధ పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి లభిస్తోంది.. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కొవ్వూరు నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా నిలిచింది. 1983 నుంచి ఇప్పటివరకు 9 సార్లు ఎన్నికలు జరిగితే 7 సార్లు టీడీపీ, ఒకసారి కాంగ్రెస్, ఒకసారి వైసీపీ గెలుపొందాయి.

- కొవ్వూరు



నియోజకవర్గం : కొవ్వూరు
మొత్తం ఓటర్లు : 1,83, 405
పురుషులు : 89,442
మహిళలు : 93,958
ఇతరులు : 5

గోదావరి తీరాన ప్రశాంత క్షేత్రం

2019 ఎన్నికల ముందు వరకు కొవ్వూరు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఉంది. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత జిల్లాల పునర్విభజనలో భాగంగా తూర్పు గోదావరిలో కలిసింది. ప్రస్తుత ఎన్నికలు తూర్పుగోదావరి జిల్లా పరిధిలో జరుగుతున్నాయి.

ఫ్లాష్ బ్యాక్



ఆలయాలతో ఆధ్యాత్మిక శోభ
రాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకులు
పరిశ్రమలతో ఉపాధికి ఊతం

పశ్చిమ గోదావరికి ముఖద్వారమైన కొవ్వూరు పట్టణంలో జిల్లాలో రాజకీయంగా చక్రం తిప్పిన నాయకులున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీదే హవా. కొవ్వూరు నియోజకవర్గం 1952లో ఏర్పడింది. ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరిగాయి. ఒక్కసారి కూడా ఇక్కడ ఉప ఎన్నికలు జరగలేదు. 2009 సంవత్సరంలో పునర్విభజన జరిగింది. అప్పటి వరకు కొవ్వూరు నియోజకవర్గంలో ఉన్న నిడదవోలు ప్రత్యేక నియోజకవర్గంగా మార్చారు. గోపాలపురంలో ఉన్న చాగల్లును కొవ్వూరులో కలిపారు. ప్రస్తుతం కొవ్వూరు నియోజకవర్గంలో కొవ్వూరు,చాగల్లు, తాళ్లపూడి మండలా లున్నాయి. 1982లో టీడీపీ ఆవిర్భావం నుంచి 8 సార్లు ఎన్నికలు జరగ్గా ఏడుసార్లు టీడీపీ విజయకేతనం ఎగుర వేసింది. ఐదు సార్లు పెండ్యాల వెంకట కృష్ణారావు టీడీపీ తరపున విజయం సాధించారు. 1999లో కాంగ్రెస్ పార్టీ తరుపున జీఎస్ రావు గెలిపొందారు. 2014 ఎన్నికల్లో ప్రధానంగా టీడీపీ నుంచి కెఎస్ జవహర్ గెలిచారు.

కొవ్వూరు శాసన సభా నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. రాజమహేంద్రవరం పార్లమెంటు పరిదిలోనిది. కొవ్వూరు నియోజకవర్గంలో కొవ్వూరు మున్సిపాలిటీ, కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఇప్పటివరకు 14 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. 4 సార్లు కాంగ్రెస్ పార్టీ, 7 సార్లు తెలుగుదేశం పార్టీ, రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థులు, ఒకసారి వైసిపి అభ్యర్థి గెలుపొందారు.

ఆధ్యాత్మికతకు నిలయం

కొవ్వూరు...చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన పట్టణం. ప్రపంచంలోనే ఎక్కడా లేని ప్రత్యేకత ఉంది.గోదావరిని ఈ గట్టు నుంచి ఆ గట్టుకు కలుపుతూ నిర్మించిన నాలుగు వంతెనలు గోదావరికి మణిహారాలుగా ఉంటాయి. పట్టణంలోని గోదావరి తీరంలో ఉన్న గోష్పదక్షేత్రానికి వెళితే మనసుకు ఎంతో ప్రశాంతత కలుగుతుంది. కొవ్వూరు పట్టణంలో ఒకవైపు గోదావరి. మరోవైపు ఎటుచూసినా ఆలయాలతో ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలిచింది. పిల్లలకు విజ్ఞానం, పెద్దలకు ఆధ్యాత్మికత, ఆహ్లాదాన్ని అందించే గోష్పదక్షేత్రం. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన గోష్పదక్షేత్రంలో 12 ఏళ్లకు ఒకసారి గోదావరి పుష్కరాలు జరుగుతుంటాయి. ప్రపంచం నలుమూలల నుంచి పుష్కర స్నానమాచరించడానికి కోట్లాది ప్రజలు తరలి వస్తుంటారు.



గోష్పదక్షేత్రం

సంవత్సరం	విజేత	పార్టీ	వచ్చిన ఓట్లు	ప్రత్యర్థి	పార్టీ	వచ్చిన ఓట్లు
1983	పీవీ కృష్ణారావు	టీడీపీ	65,890	ఎంఎ అజీజ్	కాంగ్రెస్	10,983
1985	పీవీ కృష్ణారావు	టీడీపీ	61,899	ఇమ్మడి శేషగిరిరావు	కాంగ్రెస్	29,116
1989	పీవీ కృష్ణారావు	టీడీపీ	60,116	ఎండీ రఫీవుల్లాబేగ్	కాంగ్రెస్	52,824
1994	పీవీ కృష్ణారావు	టీడీపీ	60,392	జీఎస్ రావు	కాంగ్రెస్	50,153
1999	జీఎస్ రావు	కాంగ్రెస్	63,721	పీవీ కృష్ణారావు	టీడీపీ	57,187
2004	పీవీ కృష్ణారావు	టీడీపీ	65,329	జీఎస్ రావు	కాంగ్రెస్	63,399
2009	టీవీ రామారావు	టీడీపీ	55,669	కొయ్యే మోషేన్‌రాజు	కాంగ్రెస్	40,191
2014	కెఎస్ జవహర్	టీడీపీ	74,641	తానేటి వనిత	వైసీపీ	61,916
2019	తానేటి వనిత	వైసీపీ	79,892	వంగలపూడి అనిత	టీడీపీ	54,644

ఉద్యాన పరిశోధనలకు నెలవు



పట్టణానికి మరో ప్రత్యేకత డాక్టర్ వైఎస్ఆర్ విశ్వవిద్యాలయం ఉద్యాన పరిశోధన కేంద్రం.15 ఎకరాల్లో ఈ ప్రయోగశాలను 1967లో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అఖిల భారత స్థాయిలో దుంప పంటలు, అరటి పంటలపై అనేక ప్రయోగాలను చేసి కొత్త వంగడాలను రూపొందిస్తున్నారు. జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. 272 మెగావాట్‌ల గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, ఆచార్య ఎన్‌జీ రంగా అరటి పరిశోధనా కేంద్రం, బయో విత్తనాల పరిశ్రమలు స్థానిక యువతకు ఉపాధి అందిస్తున్నాయి. రాష్ట్రంలోనే ఏకైక అరటి పరిశోదనా స్థానం కొవ్వూరులో ఉంది.ఈ కేంద్రంలో ప్రధానంగా అరటి, దుంప పంటలైన కంద, చేమ, పెండలం పంటలపై విస్తృత పరిశోధనలు చేపట్టారు. 1995లో కొవ్వూరు బొంత పేరుతో కూర అరటిని ఉత్పత్తి చేశారు. కొవ్వూరు బొంత కంటే మేలైన రకం కెబిఎస్-5 కూర అరటిపై పరిశోధనలు చేస్తున్నారు. అలాగే కెసిఎస్- 3 కంద పై పరిశోధనలు జరుగుతున్నాయి. 2017లో గోదావరి బొంత అనే కూర అరటి రకాన్ని విడుదల చేశారు. అంతే కాకుండా అరటిలో తెగుళ్లను తట్టుకునేందుకు టిష్యూకల్చర్ అరటి పిలకలను తయారుచేసి ప్రతి ఏడాది 5 లక్షల పిలకలను రైతులకు అందజేస్తున్నారు.

మంత్రి పదవులు చేపట్టినా అభివృద్ధికి దూరంగా

కొవ్వూరు నియోజకవర్గం నుంచి 2014లో టీడీపీ నుంచి గెలుపొందిన కె.ఎస్. జవహర్ ఎక్సైజ్ శాఖామంత్రిగా, 2019లో వైసీపీ నుంచి గెలుపొందిన తానేటి వనిత మొదట స్త్రీ శిశు సంక్షేమ శాఖ, రెండవ విడతలో హోంమంత్రిగా పనిచేశారు. అయితే ఇద్దరు మంత్రులు నియోజకవర్గంలో చేసినా అభివృద్ధి పెద్దగా లేదనే చెప్పుకోవాలి. ఇద్దరు నియోకవర్గంలో రాజకీయంగా ఆధిపత్యం సాధించే సామాజికవర్గంతో విభేదించడంతో ఇద్దరిని నియోజకవర్గం నుంచి వెరే చోటికి బదిలీ చేయడం జరిగింది.



బుధవారం భీమవరంలో జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు, నూజివీడులో టీడీపీ అభ్యర్థి కొలసు పార్థసారధిలు నామినేషన్లు వేశారు. టీడీపీ, జనసేన , బీజేపీ కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీగా తరలి వచ్చారు. బాణ సంచా కాల్పులు, డప్పు వాయిద్యాల నడుమ అభ్యర్థులు కోలాహలంగా నామినేషన్ వేసేందుకు వెళ్లారు



నూజివీడులో మోటార్ సైకిళ్ల ర్యాలీ

ఎన్నికల ప్రక్రియ సంసిద్ధత పరిశీలన

ఏలూరు సిటీ, ఏప్రిల్ 24 : ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం, దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ ఆయా నియోజక వర్గాలలో ఎన్నికల ప్రక్రియ సంసిద్ధతను పరిశీలించారు. ఫిర్యాదులు, సూచనలను కలెక్టర్ కార్యాలయం సమీపంలోని రెవెన్యూ గెస్ట్‌హౌస్‌లో పాఠక్‌కు సమర్పించవచ్చు. లేదా 91546 90377కు ఫోన్ చేసి తెలపవచ్చు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ప్రత్యేక పోలీస్ పరిశీలకుడు

ఏలూరుసిటీ, ఏప్రిల్ 24 : ఎన్నికల సంఘం ద్వారా ఏలూరు జిల్లా ప్రత్యేక పోలీస్ పరిశీలకులు (అబ్జర్వర్)గా నియమితులైన కర్నాటక రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధి కారి పి.శ్రీధర్ బుధవారం కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకున్న చర్యలను తెలుసుకున్నారు.

75 మంది వలంటీర్లకు నోటీసులు

కలిదిండి, ఏప్రిల్ 24 : కలిదిండిలో ఈ నెల 20న నిర్వహించిన వైసీపీ నేతల సమావేశంలో పాల్గొన్న 75 మంది వలంటీర్లకు నోటీసులు జారీ చేసినట్టు ఎంపీడీవో దినతేజ్ తెలిపారు. వీఎస్‌టీ టీమ్ వీడియో ఆధారంగా రాజీనామా చేసిన వాళ్లతో పాటు విధుల్లో ఉన్న వలంటీర్లను గుర్తించినట్టు చెప్పారు. నోటీసులకు సమాచారం ఇవ్వడానికి 48 గంటల గడువు ఇచ్చినట్టు తెలిపారు.

రూ. 13.74 కోట్లు విలువైన సామగ్రి సీజ్

సువిధలో 2,129 అభ్యర్థనలు పరిష్కారం : కలెక్టర్ వెంకటేశ్

ఏలూరుసిటీ, ఏప్రిల్ 24: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈఎస్ఎంఎస్ కింద చేపట్టిన సీజర్ మేనేజ్‌మెంట్ ప్రక్రియ ద్వారా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ. 13.74 కోట్లు విలువైన నగదు, బంగారం, మద్యం , ఇతర వస్తువులు సీజ్ చేశామని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ తెలిపారు. ఇందులో రూ. 206.35 లక్షలు నగదు, రూ. 10.17 కోట్లు విలువైన బంగారం, వెండి ఆభరణాలు, రూ.143.24 లక్షలు విలువ చేసే మద్యం స్వాధీన పరచుకున్నామన్నారు. జిల్లా ప్రచార అనుమతుల కోసం సువిధ/ ఎన్‌కోర్ ద్వారా ఎన్నికల ప్రచారం కోసం 2,167 అభ్యర్థనలు రాగా వాటిలో ఇంతవరకు 2,129 అనుమతులు జారీ చేయగా మిగిలిన 38 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. సి-విజిల్ ద్వారా 410 ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. ఎన్‌జీఎస్పీ పోర్టల్ ద్వారా 643 ఫిర్యాదులు స్వీకరించగా వీటిలో 638 పరిష్కరించామన్నారు.



రూ.2.96 లక్షలు స్వాధీనం

ద్వారకాతిరుమల/ఉంగుటూరు ఏప్రిల్24: ద్వారకాతిరుమల మండలం రాళ్లకుంట వద్ద ఓ మహిళ వద్దనున్న రూ. 2 లక్షలు ప్లైయింగ్ స్క్వాడ్ బృందం బుధవారం పట్టుకున్నారు. ఐఎస్ రామానుజపురానికి చెందిన ఓ మహిళ ద్వారకా తిరుమల నుంచి స్వగ్రామానికి వెళ్తున్న సందర్భంగా బృంద సభ్యులు తనిఖీలు చేసి ఈ నగదును సీజ్ చేసి ద్వారకాతిరుమల తహసీల్దారు రవికాంత్‌కు అప్పగించారు. ఉంగుటూరు ప్లైయింగ్ స్క్వాడ్ టీం జరిపిన తనిఖీలలో బుధవారం రూ.95 వేలు స్వాధీనం చేసుకున్నారు.

వాహనాల తనిఖీ

ఏలూరు క్రైం, ఏప్రిల్ 24 : ఏలూరు నగరంలో పోలీసులు బుధవారం సాయంత్రం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. త్రి టౌన్ సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో త్రిటౌన్ ఎస్ఐలు ప్రసాద్, రామారావు సిబ్బందితో నగరంలోని వాహనాలను తనిఖీలు చేశారు.

కూలి డబ్బులు కూడబెట్టి నామినేషన్

దెందులూరు, ఏప్రిల్ 24 : దెందులూరు నియోజక వర్గ ఇండిపెండెట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లచింతలపూడి గ్రామానికి చెందిన రోజు కూలీ నూతి రవీంద్రగౌడ్ (జైగౌడ సంఘం నాయకుడు) నామినేషన్ దాఖలు చేశారు. వెల్డింగ్ పనులు చేసే గౌడ్ నాలుగు నెలలుగా కూడపెట్టిన కూలీ సొమ్ములు రూ.10 వేలు డిపాజిట్‌గా కట్టారు. బుధవారం జై గౌడసేన సమితి నాయ కులతో కలిసి ఊరేగింపుగా వచ్చి దెందులూరు ఎన్నికల రిటర్నింగ్ కార్యాల యంలో ఆర్వో లావణ్య వేణికి నామినేషన్ పత్రాలను అందజేశారు. రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ బీసీలను రాజ్యాధికారానికి దూరంగా ఉంచుతున్నారని వారిని కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాల చెందిన ప్రతినిధిగా ఐక్యత చాటేందుకు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నానని తనకు మద్దతు పలకాలని కోరారు.



ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేస్తున్న రవీంద్రగౌడ్



విలేకరులతో మాట్లాడుతున్న ఏలూరు కూటమి అభ్యర్థి బడేటి చంటి

నామినేషన్‌కు వేలాదిగా తరలివచ్చిన
ప్రజలే విజయానికి సంకేతం

▸ ఏలూరు కూటమి అభ్యర్థి బడేటి చంటి

ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 24: ఏలూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి నామినేషన్ కార్యక్రమంలో కదం తొక్కి నైతికంగా మద్దతు ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞత లు తెలిపారు. బడేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వేలాదిగా నామినేషన్ కార్యక్రమానికి తరలి వచ్చిన ప్రజలే తన విజయానికి సంకేతమన్నారు. వైసీపీ ప్రభుత్వం పై ఉన్నత వ్యతిరేకత నిన్నటి కార్యక్రమంతో అర్థమైందన్నారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రతీ ఒక్కరు కూటమికి జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మండుటెండలు సైతం లెక్కచేయకుండా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో కూటమి విజయం తప్పదని ప్రజలు స్పష్టం చేశారని అన్నారు. కార్యక్రమంలో పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, బొరోతు బాలాజీ, గూడవల్లి వాసు, ఆర్ఎస్ఆర్, అమరావతి అశోక్, మల్లెపు రాము, రెడ్డి నాగరాజు, పాల్గొన్నారు.



కైకరంలో పత్సమట్ల ప్రచారం.. గణపవరంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు

▸ ఉంగుటూరు కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు

ఉంగుటూరు/గణపవరం, ఏప్రిల్ 24 : కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందిస్తామని జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. బుధవారం ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే కూటమి ప్రభుత్వం అందించే పథకాలలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. మాజీ జడ్పీటీసీ చింతల శ్రీనివాస్, సర్పంచి సలగాల గోపి, మాజీ సర్పంచి యాళ్ళ సుజీవరావు, ఉంగుటూరు మండల జనసేన అధ్యక్షుడు పంది రాంబాబు, ఎంపీటీసీ చెన్ను సత్యవాణి, యెగ్గిన శ్యామల, లింగంపల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు. గణపవరం మండలం గణపవరంలోని చినరామ చంద్రపు రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌కు మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో దివాళా తీయిస్తాడన్నారు. 25 మం దికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణం రాజు, గణపవరం టీడీపీ పట్టణ అధ్యక్షుడు కూసంపూడి సురేంద్రకుమార్‌రాజు, టీడీపీ నాయకుడు పొత్తూరి నరసింహరాజు, పట్టణ టీడీపీ యువత అధ్యక్షుడు కాపారం చిన్న, సప్పా రాంబాబు, షేక్ బషీర్, జనసేన మండల నాయకుడు తోట శ్రీనివాసరావు, వంగా రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు వలంటీర్ల రాజీనామా

ఉంగుటూరు,ఏప్రిల్ 24 : ఉంగుటూరు మండలంలో బుధవారం ఆరుగు వలంటీర్లు రాజీనామా చేశారని ఎంపీడీవో శర్మ తెలిపారు. కాగుపాడులో ఐదుగురు, నాచుగుంటలో ఒకరు రాజీనామా పత్రాలు అందజేశారని తెలిపారు.

పలు రైళ్ల రద్దు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 24 : దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో రైల్వే లైన్ల మరమ్మతుల నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేశారు. ఏలూరు మీదుగా వెళ్లే రైళ్లు ఇలా..

17243	గుంటూరు - రాయగడ ఈనెల 29 నుంచి మే 26 వరకు
17244	రాయగడ - గుంటూరు ఈనెల 30 నుంచి మే 27 వరకు
20805	విశాఖపట్టణం-న్యూఢిల్లీ ఈనెల 28 నుంచి మే 9 వరకు మే 15 నుంచి మే 21 వరకు
20806	న్యూఢిల్లీ - విశాఖపట్టణం ఈనెల 28 నుంచి మే 9 వరకు మే 15 నుంచి మే 21 వరకూ
20803	విశాఖపట్టణం - గాంధీదామ్ మే 2, 9, 16
20804	గాంధీదామ్ - విశాఖపట్టణం ఈనెల 28, మే 5, 19
20819	పూరీ - ఒక్క ఈనెల 28, మే 5, 19
20820	ఒక్క - పూరీ మే 1, 8. 15
12803	విశాఖపట్టణం - నిజాముద్దీన్ ఈనెల 29, మే 3, 6, 10, 17, 20
12804	నిజాముద్దీన్ - విశాఖపట్టణం మే 28, 1, 5

శ్రీమహాలక్ష్మిదేవిగా రాట్నాలమ్మ



పెదవేగి, ఏప్రిల్ 24 :రాట్నాలకుంట రాట్నాల మ్మ తిరునాళ్లల్లో రెండోరోజు బుధవారం విఘ్నేశ్వర పూజ, నవగ్రహ మండపార్చన, పరివార దేవతా ర్చన, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం సామూహిక లక్ష కుంకుమార్చన, లలితా త్రిపుర సుందరి హోమము నిర్వహించారు. రాట్నాలకుంట భక్తబృందం చేసిన కోలాటం, రా ట్నాలమ్మకు నిర్వహించిన పుష్పయాగం, కూచిపూ డి, జానపద నృత్యప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తదుపరి సినీ మ్యూజికల్ నైట్‌లో గాయకులు సినీ గేయాలతో ప్రేక్షకులను అలరింపచేశారు. బుధవారం రాట్నాలమ్మ మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

కైకరం శివాలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ

ఉంగుటూరు, ఏప్రిల్ 24 : కైకరంలోని పార్వతీ సమేత రామలింగేశ్వరాలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా బుధవారం నిర్వహించారు. ఉండి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి బుధవారం వరకు జరిగిన పం చదిన దీక్షతో శివలింగం, పార్వతీ దేవి, ద్వార పాలకులు,కాల భైరవుడు,బలి పీఠం,శ్రీ చక్ర మేరుపు యంత్రం ప్రతిష్ఠా మహోత్సవాలను శైవాగమ పద్ధతిలో పునః ప్రతిష్ఠించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో అన్నసమారాధన

పెదవేగి, ఏప్రిల్ 24 : పెదవేగి మండలం లక్ష్మీపురంలో శ్రీరామనవమి సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని భారీ అన్నసమారాధన నిర్వహించారు. లక్ష్మీపురం, పెదవేగి, గార్లమడుగుతోపాటు చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ

జీలుగుమిల్లి, ఏప్రిల్ 24 : మద్య బర్రింకలపాడు గిరిజన గ్రామంలో సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. అర్చకులు శాస్త్రోక్తంగా హోమాలు, విగ్రహ ప్రతిష్ఠ, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నసమారాధనలు జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు కుంజా శ్రీను, మొడియం హనుమంతు, కుంజా భీముడు, సున్నం సురేష్ ఉన్నారు.

శివపురం ఆలయ ప్రతిష్ఠలో మంత్రి తుమ్మల

చింతలపూడి, ఏప్రిల్ 24: శివపురం గ్రామంలో కోదండరామాలయం నూతన ఆలయప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పూజలు జరిపారు. ఆలయ ప్రతిష్ఠలో ఈనెల 21నుంచి పూజలు జరుగుతున్నాయని, బుధవా రం ముగింపు రోజు ఆరాధన, విష్ణుసహస్రనామం, శాంతికల్యాణం అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. టీడీపీ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, మాజీ ఎంపీటీసీ కె.రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, ఏలూరు టీడీపీ రైతు అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీతోనే కార్మికుల కష్టాలు తీరతాయి

▸ చింతలపూడి కూటమి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్



జంగారెడ్డిగూడెంలో ఆటో తోలుతూ ప్రచారం చేస్తున్న సొంగా

బుట్టాయగూడెం, ఏప్రిల్ 24:'ఇప్పటికే భవన నిర్మాణం ఈ ఐదేళ్లలో నాశనమైంది. ఈ రంగాన్ని నమ్ముకున్న కార్మికులు అష్టకష్టాలు పడ్డారు. చేతినిండా పనిలేక కొందరు, ఇంకొందరు నరకయాతన చవిచూశారు. పెరిగిన సిమెంట్ ధరలు, ఇసుక కొరత వంటి సమస్యలు వెన్నాడగా వేల కుటుంబాలు పనులు లేక విలవిల్లాడాయి. ఈ కష్టాలు అన్ని తొలగాలంటే తెలుగుదేశం గెలుపొందాల్సిందే.' అని చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ పరిధిలో ఆయన బుధవారం భవననిర్మాణ కార్మికులు, సీనియర్ సిటిజన్స్, రజక సంఘం ప్రతినిధులు, కార్పెంటర్లు, ఆటో యూనియన్ సభ్యులతో ముకాముఖి భేటీ అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కష్టాల్లో ఉన్న కర్షకులు, కార్మికులకు అండగా నిలిచేది తెలుగుదేశమేనని రోషన్ సమాధాన పరిచారు. చింతలపూడి నుంచి తనకు లోక్‌సభ స్థానం నుంచి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి నేతలు ఆకుమర్తి రామారావు, రావూరి కృష్ణ, పరిమి సత్యనారాయణ, పెనుమర్తి రామ్‌కుమార్, రాజ్‌పాల్ కుమార్, నంబూరి రామచంద్రరాజు, సత్యనారాయణ, శ్రీదేవి, అంబేద్కర్, రాము, దుర్గారావు, తాతాజీ, రామలింగేశ్వరరావు, అనిల్, ప్రసాద్ పాల్గొన్నారు.

'పది' పరీక్షల మహారాణి మనస్వికి
టీడీపీ ఎంపీ అభ్యర్థి పుట్టా దీవెనలు



మనస్విని సత్కరించిన టీడీపీ ఎంపీ అభ్యర్థి పుట్టా

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 : పదో తరగతి పరీక్షల చరిత్రను తిరగరాస్తూ ఏకంగా 599 మార్కులను సాధించి తెలుగు రాష్ట్రాల్లో ఆల్‌టైం హై రికార్డును నెలకొల్పిన నూజివీడు విద్యార్థిని ఆకుల వెంకటసాయి మనస్విని టీడీపీ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ బుధవారం అభినందించారు. స్థానికంగా ఓ కార్యక్రమంలో పాల్గొ నేందుకు విచ్చేసిన ఆయన నేరుగా మనస్వి నివాసానికి చేరుకుని దుశ్శాలు వాతో సన్మానించారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఆకుల ప్రసాద్, నాగశైలజల తో కొద్దిసేపు ముచ్చటించారు. ఉన్నత చదువులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించాలని సాయం చేస్తానని భరోసా ఇచ్చారు.

కూటమి గెలవాల్సిందే..



జీలుగుమిల్లిలో పోలవరం అభ్యర్థి బాలరాజు

జీలుగుమిల్లి, ఏప్రిల్ 24 : పోలవరం జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు, ఏలూరు ఎంపీ టీడీపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌ను గెలిపించుకోవాలని జీలుగుమిల్లిలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పార్టీలో చేరారు. సీనియర్ నాయకులు కరాటం రాంబాబు, పోల వరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఏపీ కోలుకోవాలంటే కూటమి గెలవాల్సిందేనన్నారు. పోలవరం అసెంబ్లీకూటమి అభ్యర్థి చిర్రి బాలరాజును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు.

టీడీపీ గెలుపు రాష్ట్రానికి అవసరం : సొంగా

లింగపాలెం, ఏప్రిల్ 24: ములగలంపాడులో ఓ వివాహ కార్యక్రమా నికి కూటమి ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ హాజరై గ్రామస్థులతో కాసేపు ముచ్చటించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం రాష్ట్రానికి ఎంతో ఉందన్నారు. కరోనా సమయంలో ములగలం పాడు గ్రామం రెడ్‌జోన్‌లో ఉన్నప్పుడు గ్రామానికి ఎంతో సాయం చేశానని కూటమి ప్రభుత్వం రాగానే అన్ని గ్రామాలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

చింతమనేని రాధారాణి ప్రచారం



మిషన్ కుదుతున్న చింతమనేని రాధారాణి

పెదవేగి, ఏప్రిల్ 24 : దెందులూరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పనిచేశారని ఆయన సతీమణి వెంకట రాధారాణి అన్నారు. బుధవారం పెదవేగి మండలం గార్లమడుగు పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కుట్టుమిషన్ కుడుతున్న ఓ మహిళ దగ్గరకు వెళ్లి ఓటును అభ్యర్థించిన ఆమె.. కుట్టుమిషన్ ఎక్కి దుస్తులు కుట్టారు. మాజీ సర్పంచ్ కొల్లి లక్ష్మీకాంతం, కొల్లి చౌదరి, పర్వతనేని పాలాక్షుడు, జయబాబు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు విడతల్లో మలేరియా మందు పిచికారీ : డీఎంహెచ్‌వో

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 : జిల్లాలోని మలేరియా ప్రభావిత ఐదు ఏజెన్సీ మండలాల్లో మే 15, ఆగస్టు 16 నుంచి రెండు విడతల్లో మలాథి యాన్ రసాయనం, ఏసీఎం దోమల మందులను పిచికారీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ వెల్లడించారు. ప్రపంచ మలేరియా దినాన్ని ఏప్రిల్ 25 పురస్కరించుకుని బుధవారం ఏలూరు జిల్లా కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఏలూరు నగరం, పరిసర మండలాల్లో డెంగీ, ద్వారకాతిరుమల మండలంలోని ఓ గ్రామంలో చికున్ గున్యా కేసు నమోదయ్యాయని వివరించారు. ఏజెన్సీ మండలాల్లో దోమల తెరలను త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంటి పరిసరాల్లో మురికి కుంటలు, నీళ్ళు నిల్వలేనపుడే మలేరియాను సమర్థవంతంగా నిరోధించగలమని దీనికి గాను ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తున్నామన్నారు. ఏ ఏడాది నాలుగు నెలల కాలంలో ఇప్పటివరకు 13 మలేరియా కేసులు నమోదయ్యాయని, గతేడాదితో పోల్చితే చాలా తక్కు వేనన్నారు. వడదెబ్బనుంచి బయటపడేందకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశా వర్కర్లు, ఇతర వైద్యసిబ్బందితో ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉచితంగానే అందజేసేందుకు నిల్వలు అందుబాటులో ఉంచామన్నారు. మలేరియాకు మందును కనుగొన్న సర్ రొనాల్డ్ రోస్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సురేష్, అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

విర్డ్ ఆసుపత్రిలో 23 మందికి ఆపరేషన్లు



విర్డ్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిపిన వైద్య బృందం

ద్వారకా తిరుమల, ఏప్రిల్ 24: విర్డ్ ఆసుపత్రిలో నాలుగు రోజుల ఆర్థోపెడిక్ క్యాంప్‌లో బుధవారం యుఎస్‌ఏ నివాసి డాక్టర్ శ్రీనాథ్ కామినేని భుజం, మోచేయి రోగులు 60 మందిని పరీక్షించి వారికి వైద్యసేవలు అందించారు. 23 మందికి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్టు ఆసుపత్రి చైర్మన్ ఎస్‌వీ సుధాకర రావు తెలిపారు. అనంతరం గుప్తా ఫౌండేషన్ సహకారంతో దివ్యాంగులకు కాలిప ర్స్, కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. ఆసుపత్రి ట్రస్టీలు ఐవీఆర్ సుధాక రరావు, వి.నారాయణమూర్తి, వైద్యులు కె.శ్రీనివాస్, భవ్యచంద్, హమీద్, విహారి, నాగేంద్ర బాబు, ఎల్లోరా పార్వతి, సింధు, గాయత్రి, ఏవో ఉదయశ్రీ పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి భారీగా చేరికలు

టి.నరసాపురం, ఏప్రిల్ 24 : మధ్యాహ్నపువారిగూడెం గ్రామంలో పలు పార్టీలకు చెందిన 200 మంది బుధవారం జనసేన పార్టీలో చేరారు. వారికి డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు పార్టీ కండవ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మధ్యాహ్నపు వారిగూ డెం, తిరుమలదేవిపేట, వెంకటాపురం, గండిగూడెం, అప్పలరాజుగూడెం, పుట్రేపు గ్రామాల నుంచి జనసేన పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడపా నాగరాజు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, ఆచంట సూర్యనారాయణ, బాబీ, గోపాల్, రామలింగేశ్వరరావు, బాలాజీ, ఘంటా సతీష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



ఏలూరుకార్పొరేషన్, ఏప్రిల్ 24, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మద్దులవారి సత్రం, చుండూరి వారి సత్రం, మహాదాశ్యం సత్రం ఆర్థిక నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి, మజ్జిగ చలివేంద్రన్ని దేవదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి డి.శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ వేసవికాలం కావడంతో బాటసారుల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సౌకర్యాన్ని బాటసారులు వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తాం



మాట్లాడుతున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్

చింతలపూడి, ఏప్రిల్ 24: తెలంగాణ, ఆంధ్రరాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో మద్యం, సారా, గంజాయి, అక్రమ రవాణా నిల్వలపై తనిఖీలు ముమ్మరం చేస్తామని చింతలపూడి ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వి.ఎస్.ఎస్.వి ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉమ్మడి రాష్ట్రాల సరిహద్దు ఎక్సైజ్ ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ల సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సత్తుపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అశ్వరావుపేట ఇన్‌స్పెక్టర్ సాంబమూర్తి, ఆంధ్రరాష్ట్ర జంగారెడ్డిగూడెం ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వై.పట్టాభిచౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

11 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ఏలూరు క్రైం, ఏప్రిల్ 24 :రక్తదాతలు, స్వచ్ఛంద సేవాసంస్థలు ముందుకు వచ్చి తలసీమియా చిన్నారులను ఆదుకోవాలని రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి అన్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్‌క్రాస్ భవనంలో బుధవారం 11 మంది తలసేమియా చిన్నారులకు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వీఏఆర్ఎస్ శ్రీనివాస్ రక్తమార్పిడి చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ కృష్ణారెడ్డి చిన్నారులను పరామర్శించారు. చిన్నా రులతో పాటు వారికి సహాయకారులుగా వచ్చిన వారికి మానవతా, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సభ్యులు కాకరాల వేణుబాబు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి సీతారామ్, గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, డాక్టర్ స్పందన, మానవత సభ్యులు రత్నాకరరావు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

గణపవరం, ఏప్రిల్ 24: గణపవరం మండలం పిప్పర, వరదరాజపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈనెల 26న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తాడేపల్లిగూడెం ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు ఓ ప్రకట నలో పేర్కొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పోలవరం, ఏప్రిల్ 24 :పోలవరం మండల కేంద్రంలో స్థానిక రైతు భరో సా కేంద్రం వద్ద బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ కార్య దర్శి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమకు అవసరమయ్యే గోనె సంచులు, రవాణా లారీల కోసం ముందుగా తెలపాలని కోరారు. ధాన్యం తేమ శాతం 17 రాగానే ఆర్‌బీకే దగ్గరకు వెళ్లి షెడ్యూల్ చేయించుకోవాలని సూచించారు. సొసైటీ సిబ్బంది పోతుల చిరం జీవి, అచ్యుతరావు, వ్యవసాయశాఖ సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రతి కార్మికుడికి రూ.వెయ్యి జమ చేయాలి

ఏలూరు రూరల్, ఏప్రిల్ 24: రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే 13న జరగనున్న సందర్భంగా ఆ రోజు సెలవుదినం కావడంతో డీవోసీ బోర్డునుంచి కార్మికులకు రూ.వెయ్యి వారి ఖాతాల్లో జమ చేయాలని ఏపీ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్లు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బొజ్జా రామకృష్ణ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు ఏ రోజుకారోజు పనిచేసుకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో మే 13న సెలవుదినం కావడంతో బీవోసీ బోర్డులో రిజిస్టర్ అయిన ప్రతి కార్మికుడికి వారి ఖాతాల్లో రూ.వెయ్యి జమ చేయాలని రాష్ట్ర కార్మికశాఖ కమిషనర్ శాస్త్రిగిరిబాబును కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.

'భీమడోలు వెటర్నరీ సేవలు ప్రశంసనీయం'

భీమడోలు, ఏప్రిల్ 24 : పశువులకు వ్యాక్సినేషన్, పాడి రైతులకు సంక్షేమ ఫలాలు అందజేయడంలో భీమడోలు వెటర్నరీ సబ్‌డివిజన్ కార్యాలయ సేవ లు ప్రశంసనీయమని ఏలూరు జిల్లా వెటర్నరీ డీడీ గోవిందరావు అన్నారు. బుధవారం భీమడోలు పశువైద్యశాల ఆవరణలో ఏడీ డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పశువైద్యశాల పరిధిలోని పలు మండలాలకు చెందిన పశువైద్యులు, సిబ్బందిని ఉగాది వేడుకల్లో భాగంగా సన్మానించారు. వీరితోపాటు ఉత్తమ సేవలు అందించిన గ్రామ సచివాలయ పశువైద్యులు, సహాయకులు, గోపాలమిత్రలను సన్మానించి, ప్రశంసాపత్రాలు, మెమెం టోలను అందజేశారు.

క్రైం వార్తలు నెల్లూరు రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

▸ మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.. నెల్లూరు ఆస్పత్రిలో చికిత్స



హిజ్రా సిరితో స్నేహితురాలు కల్యాణి

ఏలూరు క్రైం/కొయ్యలగూడెం, ఏప్రిల్ 24 : వారిద్దరూ మంచి స్నేహితులు. తమ కాళ్ళపై తాము నిలదొక్కుకుని సమాజంలో గౌరవంగా బతకాలని భావించారు. రోల్డ్‌గోల్డ్ జ్యూవెలరీ ఐటెమ్స్ విక్రయించడానికి ఒక షాపును కూడా ఏర్పాటు చేశారు. ఆ షాపు లాభాల్లో ఉండడంతో పాటు వేరే షాపును కూడా ఏర్పాటు చేయాని భావించారు. చెన్నైకు వీరిద్దరితో పాటు తెలిసిన దంపతులను కూడా తీసుకుని కారులో బయలుదేరి వెళ్ళి అక్కడ వస్తువులను మంగళవారం కొనుగోలు చేశారు. తిరిగి వస్తుండగా మార్గమధ్యలో నెల్లూరు జిల్లా కావలి మండలంలోని జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేయబోయి మరో లారీని కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఏలూరు పోణంగి రోడ్డులోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన ట్రాన్స్‌జెండర్ యర్రాబత్తుల సిరి(34), ఆమె స్నేహితురాలు అయిన కొయ్యలగూడెంనకు చెందిన జ్యోతి కల్యాణి (28), ఏలూరు వైఎస్ఆర్ కాలనీకి చెందిన వంగలపూడి కుమార్ (48) మృతి చెందగా కుమార్ భార్య కుమారి, ఏలూరుకు చెందిన కారు డ్రైవర్ బాజీ తీవ్ర గాయాలకు గురికాగా వీరిద్దరి నెల్లూరు ప్రభు త్వాసుపత్రిలో చేర్పించారు. జ్యోతి కల్యాణి, యర్రాబత్తుల సిరి కలిసి కొయ్యలగూడెంలో రోల్డ్‌గోల్డ్ షాపును నిర్వహిస్తున్నారు. మరో షాపును ఏర్పాటు చేయడానికి వీరిద్దరితో పాటు ఆ దంపతు లను కూడా తీసుకువెళ్ళారు. ఎంతో స్నేహంగా ఉండే సిరి, కల్యాణి చివరకు ఒకేసారి రోడ్డు ప్రమాదంలో అనంతలోకాలకు వెళ్ళిపోవడంతో ఏలూరుకు చెందిన హిజ్రాలు తల్లడిల్లి పోయారు. తమకాళ్ళపై తాము నిలబడి సమాజానికి ఆదర్శంగా నిలిచారని చివరకు వారు మరణించడం తీరని లోటని వెల్లడించారు. మృత దేహాలు బుధవారం అర్ధ రాత్రి సమయంలో ఏలూరునకు చేరుకున్నాయి. గురువారం అంత్యక్రియలు నిర్వహిం చనున్నారు.

గోదావరి కాల్వలో పడి ఒకరి మృతి



సుబ్బారావు (ఫైల్)

భీమడోలు, ఏప్రిల్ 24 :గోదావరి కాల్వలో పడి అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందాడు. దెందులూరు మండలం చల్లచింతలపూడికి చెందిన కొక్కిరాల సుబ్బారావు(64) నాలుగు రోజుల క్రితం ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు దీనిపై మిస్సింగ్ కేసు నమోదైంది. భీమడోలు జాతీయ రహదారి పక్కనే ఉన్న కనకదుర్గమ్మ ఆలయం సమీపంలోని ఏలూరు గోదావరి కాల్వలో బుధవారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం కాల్వలో ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆ మృతదేహం సుబ్బారావుదిగా గుర్తించారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

సారా తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు

టి.నరసాపురం, ఏప్రిల్ 24 : నాటుసారా తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ డి.దుర్గామహేశ్వరరావు తెలిపారు. బంధంచర్ల గ్రామ శివార్లలో ప్రభుత్వంచే నిషేధించబడిన సారాను తయారు చేస్తున్నారనే సమాచారంతో సిబ్బందితో బుధవారం దాడి చేశారు. నిర్వాహకుల నుంచి 30 లీటర్ల సారాను, సారా తయారీకి ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకుని బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి.. నలుగురి అరెస్ట్

లింగపాలెం, ఏప్రిల్ 24: లింగపాలెం మండలంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. బాదరాల గ్రామంలో పేకాట స్థావరంపై దాడిచేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ చెన్నారావు తెలిపారు. వారివద్ద నుంచి రూ.5,500 నగదు, రెండు మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకుని కేసు న మమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.


యువతి అదృశ్యంపై కేసు నమోదు

టి.నరసాపురం, ఏప్రిల్ 24 :యువతి అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ డి.దుర్గా మహేశ్వరరావు తెలిపారు. మండలంలో ఓ గ్రామానికి చెం దిన యువతి ఇంటర్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటుంది. ఆమె ఎప్పటి మాదిరిగానే ఈనెల 22వ తేదీన రాత్రి భోజనాల అనంతరం పడు కుని ఉదయం సుమారు ఐదు గంటల సమయం నుంచి కనిపించడం లేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

అత్యాచారయత్నం కేసులో ఒకరికి ఐదేళ్ల జైలు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 24 : ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడినట్టు నేరం రుజువు కావడంతో ఐదేళ్ల జైలు శిక్ష, రూ.1500 జరిమానా విధిస్తూ ఏలూరులోని ఐదో జిల్లా అదనపు సెషన్స్ జడ్జి, మహిళా కోర్టు జడ్జి బి.రాజేశ్వరి బుధవారం తీర్పు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలంలోని బలుసుగొయ్యిపాలెంనకు చెందిన దొంగా రమేష్ 2017 సెప్టెంబరు పదో తేదీ మధ్యాహ్నం సమయంలో అదే మండలంలోని ఓ గ్రామంలో ఇంట్లో నివాసం ఉంటున్న మహిళ ఒంటరిగా ఉండడాన్ని గుర్తించి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆమె కేకలు వేయడంతో రమేష్ పారిపోయాడు. ఈ ఘటనపై వీరవాసరం పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసు ఏలూరులోని మహిళా కోర్టులో విచారణ సాగింది. నేరం రుజువు కావడంతో ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ డీవీ రామాంజనేయులు వాదించగా ప్రాసిక్యూషన్‌కు వీరవాసరం ఎస్ఐ పి.రమేష్, కోర్టు కానిస్టేబుళ్ళు ఏసుబాబులు, నానిబాబులు సహకరించారు.

బస్సు ఢీ కొని ఒకరికి తీవ్ర గాయాలు



కాలు కోల్పోయిన జోజి

ఏలూరు క్రైం, ఏప్రిల్ 24 : మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఆ వ్యక్తి కాలు పూర్తిగా ఊడిపో యింది. పెదవేగి మండలం జానంపేటకు చెందిన జిజ్జువరపు జోజికి భార్య మరియమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొబ్బరికా యలు తీసే పనులకు వెళ్లి వస్తూ ఉంటాడు. బుధవారం కొబ్బరియాలు తీసేపనికి వేరే ఊరు వెళ్ళి బుధవారం రాత్రి ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో అదే గ్రామానికి చెందిన ఒక మహిళ కనిపించడంతో ఆమెను కూడా ఎక్కించుకుని వెళ్తున్నాడు. ఆ గ్రామ సమీపంలో సత్తుపల్లి నుంచి ఏలూరు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొంది. ఈ ప్రమాదంలో జోజి కాలు పూర్తిగా తెగిపోయింది. ఆ మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అంబులెన్సులో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అతడి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఆసుపత్రి అత్యవసర విభాగపు వైద్యురాలు మొబీనా చెప్పారు. వెంటనే అతడిని విజయవాడకు రిఫర్ చేశారు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

జగన్ పాలనలో దిగజారుతున్న హిందూమత ప్రతిష్ఠ

ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 24 : జగన్ పాలనలో హిందూమత ప్రతిష్ఠ దిగజారుతుందని ఏలూరు పార్లమెంట్ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ డాక్టర్ ఎంబీఎస్.శర్మ ధ్వజమెత్తారు. సమితి కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ హిందూ మత విశ్వాసాల పట్ల తిరుమల తిరుపతి దేవస్థానం సంప్రదాయాలు, సంస్కృతి పట్ల జగన్‌కు చిన్నచూపు ఉంద న్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత పథకం ప్రకారం హిందూ దేవాలయాలపై దాడులు, దేవుడి విగ్రహాల ధ్వంసం జరుగుతున్నాయన్నారు.

ధాన్యం కొనుగోళ్ల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు టూటౌన్, ఏప్రిల్ 24 :ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరిం చాలని రైతులకు గోనె సంచులు అందించాలని, ధాన్యం బకాయి సొమ్ములు తక్షణం చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సంఘ కార్యాలయంలో బుధవారం ఆయన మాటా డుతూ రబీ ధాన్యం అమ్ముకోవడానికి అన్నదాతలు అష్టకష్టాలు పడాల్సి వస్తుందన్నారు. ధాన్యం రవాణాకు తగినన్ని వాహనాలు ఏర్పాటు చేయక పోవడంతో సొంత డబ్బులతో రైతులు వాహనాలు ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుందన్నారు. రైతులకు రవాణా సొమ్ములు చెల్లించడంలేదన్నారు. రైతు సంఘం నాయకులు రాజా, పలువురు రైతులు పాల్గొన్నారు.

కోట డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాషాదినోత్సవం

కామవరపుకోట,ఏప్రిల్ 24 : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ రచయిత విలియం షేక్ స్పియర్ జయంతి సందర్భంగా బుధవారం ప్రపంచ ఆంగ్ల భాషాదినోత్సవాన్ని ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది షేక్‌స్పియర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వర రావు, అధ్యాపకులు జి.శ్రీనివాసరావు, ఎం.ఉషారాణి, కె.ఇందిరాకుమారి, డి.మల్లేష్, వి.శ్రీనివాస్, బి.వెంకటేశ్వరరావుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రావికంపాడులో అంతర్జాతీయ పుస్తకదినోత్సవం

కామవరపుకోట, ఏప్రిల్ 24 :రావికంపాడు హైస్కూల్లో బుధవారం ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ పుస్తక దినోత్సవాన్ని నిర్వహించారు. పుస్తకాలు చదవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, విజ్ఞానం పెరుగుతుందని, అనేక విషయాలు తెలియడమే కాకుండా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ మహాజ్ఞాని కావడానికి కారణం ఎ క్కువ పుస్తకాలు చదవడం వల్లేననే విషయం ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.



పోల్‌రాజ్ కెనాల్‌కు అరకొర నీరు

కాల్వలకు అరకొర నీటి విడుదల

ముదినేపల్లి, ఏప్రిల్ 24 : కాల్వలకు నీటి విడుదలను బాగా తగ్గించేశారు. ముదినేపల్లి ప్రాంతంలోని క్యాంప్ బెల్ కెనాల్‌కు నీటి విడుదలను పూర్తిగా నిలిపివేయగా, పోల్‌రాజ్, బంటుమిల్లి కాల్వలకు అరకొర నీటినే విడుదల చేస్తున్నారు. తొలుత పై కాల్వలకు సుమారు 340 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, గత రెండు రోజులుగా పోల్‌రాజ్ కెనాల్‌కు 50, బంటుమిల్లి కెనాల్‌కు 50 క్యూసెక్కుల నీటినే గుడ్లవల్లేరు లాకుల వద్ద విడుదల చేస్తున్నారు. రైవస్ కెనాల్ నుంచి పుల్లేరుకు వంద క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తున్నందున ఆ నీటిని పోల్‌రాజ్ బంటుమిల్లి కాల్వలకు సర్దుబాటు చేస్తున్నారు. అయితే ఈ చాలీచాలని నీరు పంచాయతీ చెరువులను పూర్తి స్థాయిలో నింపటం ప్రశ్నార్థకంగా మారింది. ముదినేపల్లి మండలంలో పశువుల చెరువులను నింపుకునే అవకాశం కన్పించటం లేదు. బిఎండి చానల్ కింద కొన్ని గ్రామాల చెరువులను నింపాల్సి ఉంది. పోల్‌రాజ్ కెనాల్‌కు కూడ నీటి విడుదల నిలిపివేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఎండి చానల్‌కు అయిదు రోజులపాటు నీరు విడుదల చేస్తేనే ఛానల్ కింద అన్ని చెరువులను నింపుకునే అవకాశం ఉంటుంది.

నీటి చౌర్యానికి అడ్డుకట్ట



తాగునీటి అవసరాలకు మంచినీటి చెరువులకు సరఫరా చేస్తున్న నీటిని చేపల చెరువులకు తరలిం చకుండా అధికా రులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ముదినేపల్లి మండలంలోని పలు శివారు గ్రామాల చెరువులకు బీఎండీ ఛానల్ ద్వారా కమలాపురం లాకుల నుంచి సరఫరా చేస్తున్న 50 క్యూసెక్కుల నీటిని కృష్ణా జిల్లా పెడన మండలం చెన్నూరు ఏరియాలోని ఓ బ్రాంచి కాల్వ ద్వారా చేపల చెరువులకు అక్రమంగా మంగళవారం సాయంత్రం తరలిస్తుండటాన్ని ముదినేపల్లి ఎంపీడీవో మురళీ గంగాధర్‌రావు, ఈవోపీఆర్డీ లక్ష్మీనారాయణ గుర్తించారు. వెంటనే నీటి చౌర్యంపై ఏలూరు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపగా, ఆయన కృష్ణా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ అధికారులు నీటి తరలింపు జరుగుతున్న బ్రాంచి కాల్వ షట్టర్‌ను దింపేసి తాళాలు వేశారు. దీంతో బుధవారం నుంచి ముదినేపల్లి మండలంలోని గ్రామాల్లో చెరువులకు నీటి సరఫరా పెరిగింది.

75 మంది వలంటీర్లకు నోటీసులు

కలిదిండి, ఏప్రిల్ 24 : కలిదిండిలో ఈ నెల 20న నిర్వహించిన వైసీపీ నేతల సమావేశంలో పాల్గొన్న 75 మంది వలంటీర్లకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో దినతేజ్ తెలిపారు. వీఎస్‌టీ టీం వీడియో ఆధారంగా రాజీనామా చేసిన వారితోపాటు విధుల్లో ఉన్న వలంటీర్లను గుర్తించినట్లు చెప్పారు. నోటీసులకు సమాచారం ఇవ్వటానికి 48 గంటల గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల అధికారి నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.



పంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి

ముసునూరు, ఏప్రిల్ 24: పంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీడీవో పద్మావతిదేవి అన్నారు. బుధవారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, సన్నీరాజన్, కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన

నూజివీడు టౌన్, ఏప్రిల్ 24: ప్రపంచ మలేరియా వ్యతిరేక దినం పురస్కరించుకుని నూజివీడు పట్టణం కోనేరుపేటలో మలేరియా నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. సబ్ యూనిట్ అధికారి ఎం.యలమంద అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నూజివీడు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జగన్‌మోహన్, వైద్యాధికారిణి డాక్టర్ సౌమ్య మలేరియా వ్యాప్తి, చికిత్సపై అవగాహన కల్పించారు. వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సెంటిమెంట్

గోమాతకు నమస్కరించి



నామినేషన్‌కు బయల్దేరి వెళ్లిన కొలుసు పార్థసారథికి నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గోమాత ఎదురురావడంతో సారథి గోమాతకు నమస్కరించారు. గోమాత ఆశీర్వాదం తీసుకుని, సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వై.భవానీశంకరికి తన నామినేషన్ పత్రాలు అందజేశారు. వెనుకబడిన వర్గం నుంచి అదీ గోసంరక్షణ ప్రధానంగా ఉండే వర్గం నుంచి వచ్చిన కొలుసు పార్థసారథికి గోమాత ఎదురురావడం శుభపరిణామంగా భావించారు. ఆయన గోమాత ఆశీర్వాదం తీసుకున్నారు. ఇటీవల ఇదే సామాజికవర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నామినేషన్ సమయంలో కూడా ఆవు ఎదురురావడం, ఆయన సైతం గోమాతకు నమస్కరించడం విశేషం. వారి సామాజికవర్గం ప్రధానంగా శ్రీకృష్ణుని, ఆవును కొలుస్తారు. గోమాత వారికి ఎదురురావడం నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది.

- నూజివీడు

ఈశాన్యం నుంచి ప్రచారం..

కామినేని శ్రీనివాస్ సెంటిమెంట్



ముహూర్తం చూసుకుని నామినేషన్‌పై సంతకం చేస్తున్న కామినేని శ్రీనివాస్

ఎన్నికల్లో నాయకులు విజయం సాధించాలని తన సెంటిమెంట్‌ను ఆధారం చేసుకుని ప్రణాళిక రూపొందిస్తూ ఉంటారు. ఏ దిశ నుంచి ప్రచారం ప్రారంభిస్తే కలిసివస్తుంది ఏ సమయానికి ఏ పని చేస్తే విజయం వరిస్తుందో పండితులను ఆశ్రయిస్తారు. కైకలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఎన్నికల ప్రచారాన్ని, నామినేషన్ ప్రక్రియను ముహూర్తం చూసుకుని ప్రారంభించారు. నియోజకవర్గానికి తూర్పున, ఈశాన్యంలో ఉన్న కైకలూరు మండలం ఆలపాడు వినాయకస్వామి ఆలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ఎన్నికల ప్రచారానికి పండితులచే ముహూర్తాలు పెట్టించుకున్నారు. ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్ దాఖలు సమయంలోనూ ఆయన ముహూర్తబలం చూసుకున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఉదయం 11 గంటల తరువాత నామినేషన్ వేయవలసి ఉండగా ముహూర్తబలం ఉదయం 10.48నిమిషాలకు ఉండడంతో ఆ సమయానికి ముందే ఆర్వో కార్యాలయానికి చేరుకుని కచ్చితంగా 10.48 నిమిషాలకు నామినేషన్ పత్రాలపై సంతకం చేసి 11.15 నిమిషాలకు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. సెంటిమెంట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణ ప్రారంభించడంతో కైకలూరు నియోజకవర్గంలో చర్చనీయంశంగా మారింది.

- కైకలూరు

నూజివీడు.. పసుపుమయం



నామినేషన్ వేసేందుకు పాదయాత్రగా వెళుతున్న పార్థసారథి

- పార్థసారథి నామినేషన్‌కు భారీగా హాజరైన శ్రేణులు
- పాల్గొన్న ఏలూరు ఎంపీ అభ్యర్థి మహేష్ కుమార్ యాదవ్

నూజివీడు, ఏప్రిల్ 24: నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి బుధవారం పట్టణంలో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి తెలుగు తమ్ముళ్ళు నామినేషన్ కార్యక్రమానికి పోటెత్తారు. దీంతో నూజివీడు పురవీధులు పసుపుమయంగా మారాయి. సారథి ఉదయం శ్రీశైలం నుంచి వచ్చిన పురోహితుల నుంచి వేదాశీర్వాదం తీసుకుని, కుటుంబ సభ్యులతో కలసి బస్టాండ్ సమీపంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ కార్యక్రమానికి పాద యాత్రగా బయల్దేరారు. నూజివీడు చిన్నగాంధీబొమ్మ, పెద్దగాంధీ బొమ్మ సెంటర్లలో గాంధీ విగ్రహాలకు నివాళులర్పించి పట్టణ పురవీధుల్లో పాద యాత్రగా వెళ్ళడంతో దాదాపు నామినేషన్ ర్యాలీ కార్యక్రమం గంటకు పైగా సాగింది. ఏలూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్ సారథి తో కలిసి కొంతసేపు ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు. నామినేషన్ వేసేందుకు నూజివీడు పార్టీ కార్యాలయం నుంచి పార్థసారథి పాదయాత్రగా తరలివెళ్ళారు. నూజివీడు నియోజకవర్గ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాల యం వరకు దాదాపు మూడు కిలోమీటర్లు మేర ఈ పాదయాత్ర సాగింది. మరోవైపు నూజివీడు మండలం నుంచి కార్యకర్తలు, హనుమాన్ జంక్షన్ రహదారి వైపు, ముసునూరు మండలం నుంచి కార్యకర్తలు నూజివీడు బైపాస్, తిరువూరు రోడ్డువైపు, ఆగిరిపల్లి మండలం నుంచి విజయవాడ రహదారివైపు తరలిరావడంతో ప్రధాన రహదారులన్నీ పూర్తిగా కిటకిటలాడాయి.

చాట్రాయి: నూజివీడులో బుధవారం కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి నామినేషన్‌కు చాట్రాయి మండలం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు బైక్‌లు, ఆటోలు, కార్లలో భారీగా తరలివెళ్ళాయి. టీడీపీ నాయకులు మందపాటి బసవారెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, బొట్టు రామచంద్రరావు, పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, అత్తులూరి శ్రీనివాసరావు, మరిడి చిట్టిబాబు, చాగంటి బుచ్చిబాబు, పలగాని దుర్గారావు, తల్లాడ శ్రీనివాసరావు, అంబటి చంటి, కలకొండ భాస్కర రావు, నక్కా రాము వివిద గ్రామాల నాయకులు కార్యకర్తలు తరలి వెళ్ళారు.

ముసునూరు: పార్థసారథి నామినేషన్‌కు బుధవారం లోపూడి, చెక్కపల్లి, గోపవరం, రమణక్కపేట, వలసపల్లి, చింతలవల్లి, వేల్పుచర్ల తదితర గ్రామాల టీడీపీ అధ్యక్షుల ఆధ్వర్యంలో వందల సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బైక్‌లతో ర్యాలీగా నూజివీడు వెళ్ళారు. అలాగే ఒక్కొక్క గ్రామం నుంచి 15 నుంచి 20 వరకు ఆటోల్లో మహిళలు సైతం నామినేషన్‌కు తరలివెళ్ళారు. ముసునూరు సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి, తెలుగు యువత నాయకుల ఆధ్వర్యంలో సుమారు 400 మంది సారథి నామినేషన్‌కు ర్యాలీగా వెళ్లారు. మండలం నుంచి సుమారు 2500వేల మంది పైగా నామినేషన్‌కు వచ్చినట్లు పార్టీ మండల అధ్యక్షులు దేవినేని ఛలరాం తెలిపారు. అందరికీ దేవినేని కృతజ్ఞతలు తెలిపారు.

ఆగిరిపల్లి: నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి నామినేషన్ దాఖలు సందర్భంగా రోడ్లు కిక్కిరిసి పోయాయి. ఆగిరిపల్లి మండలం నుంచి సుమారు 2 వేల మంది బైక్‌లపై పసుపు జెండాలతో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్ళారు.



కలిదిండిలో కూటమి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పుట్టా, కామినేని



సీతనపల్లిలో కామినేని గెలుపు కోరుతూ ప్రచారం

ప్రభంజనంలో వైసీపీ ఓటమి ఖాయం : పుట్టా

కలిదిండి, ఏప్రిల్ 24 : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని రోజు రోజుకు పెరుగుతున్న కూటమి ప్రభంజనంతో వైసీపీ ఓటమి ఖాయమని ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం కలిదిండిలో కైకలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌తో కలసి కూటమి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కోరుకొల్లులో కామినేనితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన అంతం చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకపోవటంతో సాగు, తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి రాగానే రాజధాని అమరావతిని అభివృద్ధి చేయటమే చంద్రబాబు ధ్యేయమన్నారు. కామినేని మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని రంగాల కార్మికులు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని కూటమి అధికారంలోకి రాగానే కార్మికుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, టీడీపీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, తాడినాడ బాబు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ నున్న రమాదేవి, నల్లగోపుల చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు కూటమిలో చేరిక..

వైసీపీ నుంచి కూటమిలోకి వలసలు పెరుగుతున్నాయి. బుధవారం వైసీపీ నాయకుడు కైకలూరు నియోజకవర్గ శ్రీకృష్ణయాదవ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు బోయిన రామకృష్ణ, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. బోయిన రామకృష్ణకు వారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీకేఎం నాని, మన్నె శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరపడ్డాయి

కైకలూరు, ఏప్రిల్ 24: వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజు దగ్గర్లోనే ఉందని టీడీపీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాథరాజు అన్నారు. బుధవారం సీతనపల్లిలో కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌కు కమలం గుర్తుపై, ఎంపీ అభ్యర్థి పుట్టామహేష్‌కుమార్‌యాదవ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు పూలా రామచంద్రరావు, పీజీఎస్ మాల్యాద్రి, నాయకులు గంగుల ఏసురాజు, జి. శ్రీనివాసు, పార్టీ గ్రామఅధ్యక్షుడు వీరగాని కనకదుర్గాప్రసాద్, బూత్ ఇన్‌చార్జి కట్టా దుర్గాప్రసాద్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు వీరగాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మూలపేటలో కామినేనికి మద్దతుగా ప్రచారం

మండవల్లి: మండలంలోని మూలపేటలో కైకలూరు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు మద్దతుగా కూటమి నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కామినేని గెలిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

ముసునూరు, ఏప్రిల్ 24: మండలంలోని చెక్కపల్లి, అక్కిరెడ్డిగూడెం గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరారు. చెక్కపల్లి వైసీపీ నాయకులు కంచర్ల సత్యనారాయణ, కంచర్ల శ్రీనివాసరావు, పోతురెడ్డిపల్లి ప్రసాద్, వల్లూరి ఉదయభాను, బొడ్డు నరసయ్య, గోలికొండ శ్రీనివాసరావు, పాపయ్య, రాముడు, ప్రకాష్‌రావు, చిలుకూరి పెద అప్పారావులతోపాటు మరో 30 మంది వైసీపీ కార్యకర్తల కుటుంబాలు చేరగా వారికి పార్థసారథి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. అలాగే అక్కిరెడ్డిగూడెంకు చెందిన వైసీపీ నాయకులు కూరెళ్ళ శ్రీనివాసరావు, జోలా బాలు, గోవాడ రాజు, నల్లిబోయిన నాగరాజు, కలపాల కోటయ్య, తాణింకి లక్ష్మయ్యతోపాటు మరో 20 వైసీపీ కార్యకర్తల కుటుంబాల వారు టీడీపీలో చేరగా వారికి పార్థసారథి టీడీపీ కండువాలను కప్పి ఆహ్వానించారు. వైసీపీలో బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత లేదని, డబ్బు, పరపతి ఉన్న నాయకులే స్థానిక దొరకు కనిపిస్తారని, వైసీపీ పాలనతో పేదలకు ఒరిగేదేమీ లేదని అందుకే టీడీపీలో చేరినట్లు నాయకులు తెలిపారు. పార్థసారథి గెలుపునకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

టీడీపీ కో ఆర్డినేషన్ కమిటీ నియామకం

కైకలూరు, ఏప్రిల్ 27: కైకలూరు నియోజకవర్గ టీడీపీ కో-ఆర్డినేషన్ కమిటీ నియామక ఉత్తర్వులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు బుధవారం విడుదల చేశారు. కన్వీనర్‌గా వీరమల్లు నరసింహారావు, కో-కన్వీనర్లుగా కమ్మిలి విఠలరావు, బొమ్మనబోయిన విజయలక్ష్మి, బలే ఏసురాజు, తేరా రమేష్‌బాబు, కొడాలి వినోద్‌లను నియమించారు.

ఎన్ఆర్ఐ కళాశాలకు పురస్కారం

ఆగిరిపల్లి, ఏప్రిల్ 24: ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డ్-2024 లభిం చిందని కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఆర్. వెంకట్రావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ గుత్తా సాంబశివరావు తెలిపారు. రెండేళ్లుగా 200లకు పైగా బహుళజాతి సంస్థలలో 1500ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడాన్ని గుర్తించి విశాఖలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.నాగభాస్కర్ ఏఐసీటీఈ చీఫ్ కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ డా. బుద్ధా చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



ముదినేపల్లి, ఏప్రిల్ 24 : అభ్యర్థుల నామినేషన్ల ఘట్టం చివరి దశకు చేరుకోవటంతో అధికారులు ముదినేపల్లి ప్రాంతంలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. నిత్యం వందల సంఖ్యలో పామర్రు - దిగమర్రు జాతీయ రహదారితో పాటు, ముదినేపల్లి నుంచి బంటుమిల్లి, గుడ్లవల్లేరు ప్రధాన రహదార్లలో వాహనాల తనిఖీలు జరుగుతున్నాయి. ఏలూరు - కృష్ణా జిల్లాల సరిహద్దుల్లో పెదపాలపర్రు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్ పోస్టు వద్ద కార్లు, పలు ఆర్టీసీ బస్సుల్లోని ప్రయాణికులను తనిఖీ చేస్తున్నారు. బుధవారం నుంచి చెక్ పోస్టు వద్ద పూర్తిస్థాయి పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయటంతో ఇక ముందు వాహనాల తనిఖీలు పెద్ద సంఖ్యలో జరుగుతాయని చెక్ పోస్టు అధికారి రమణబాబు తెలిపారు.



ప్రజాస్వామ్యానికి ఓటు పునాది

మండవల్లి, ఏప్రిల్ 24: ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇండియన్ బ్యాంక్ మండవల్లి శాఖ మేనేజర్ బొంతు దుర్గారావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, బ్యాంకు సిబ్బంది, కస్టమర్స్‌తో కలసి ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలిపే ఫ్లెక్సీని ప్రారంభించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఏబీఎం వెన్న పద్మకుమారి, ఫీల్డ్ ఆఫీసర్ కె. కవిత, క్యాషియర్ పి. ముంగయ్య, క్లర్క్ ఎ. రవికుమార్, గోల్డ్ అప్రైజర్ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రోడ్డు ప్రమాదంలో..

ముగ్గురు జిల్లా వాసుల మృతి

ఏలూరు క్రైం, ఏప్రిల్ 24 : వారిద్దరూ మంచి స్నేహితులు. తమ కాళ్ళపై తాము నిలదొక్కుకుని సమాజంలో గౌరవంగా బతకాలని భావించారు. రోల్డ్‌గోల్డ్ జ్యూవెలరీ ఐటెమ్స్ విక్రయించడానికి ఒక షాపును కూడా ఏర్పాటు చేశారు. ఆ షాపు లాభాల్లో ఉండడంతో పాటు వేరే షాపును కూడా ఏర్పాటు చేయాలని భావించారు. చెన్నైకు వీరిద్దరితో పాటు తెలిసిన దంపతులను కూడా తీసుకుని కారులో బయలుదేరి వెళ్ళి అక్కడ వస్తువులను మంగళవారం కొనుగోలు చేశారు. తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో నెల్లూరు జిల్లా కావలి మండలంలోని జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేయబోయి మరో లారీని కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఏలూరు జిల్లా ఏలూరు-పోణంగి రోడ్డులోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన ట్రాన్స్‌జెండర్ (హిజ్రా) యర్రాబత్తుల సిరి (34), ఆమె స్నేహితురాలు, కొయ్యలగూడెంకు చెందిన జ్యోతి కల్యాణి (28), ఏలూరు వైఎస్ఆర్ కాలనీకి చెందిన వంగలపూడి కుమార్ (48) మృతి చెందగా కుమార్ భార్య కుమారి, ఏలూరుకు చెందిన కారు డ్రైవర్ బాజీ తీవ్ర గాయాలకు గురి కాగా వీరిద్దరిని నెల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. జ్యోతి కల్యాణి, యర్రాబత్తుల సిరి కలిసి కొయ్యలగూడెంలో రోల్డ్‌గోల్డ్ షాపును నిర్వహిస్తున్నారు. మరో షాపును ఏర్పాటు చేయడానికి వీరిద్దరితో పాటు ఆ దంపతులను కూడా తీసుకువెళ్ళారు. ఎంతో స్నేహంగా ఉండే సిరి, కల్యాణి చివరకు ఒకేసారి రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు తరలిపోవడంతో ఏలూరుకు చెందిన హిజ్రాలు తల్లడిల్లిపోయారు. మృత దేహాలు బుధవారం అర్ధరాత్రి ఏలూరు చేరుకున్నాయి. గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

పండుగప్ప ధర పతనం

- రూ. 400కు పడిపోయిన కిలో ధర



కలిదిండి, ఏప్రిల్ 24: పండుగప్ప ధర పడిపోవటంతో ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో రూ.500 పలికిన పండుగప్ప ధర రూ.400కి పడిపోయింది. దీంతో పెట్టుబడులు కూడా రావని, అప్పుల పాలవుతామని వాపోతున్నారు. ఎకరానికి సుమారు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుతం పట్టుబడి దశలో ఉన్నాయి. ధర తగ్గడంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో పండుగప్పకు డిమాండ్ తగ్గటంతో వ్యాపారులు కొనుగోలు చేయటానికి ముందుకు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 7 వేల ఎకరాల్లో పండుగప్ప సాగు చేస్తున్నారు. వనామీకి వైరస్ సోకి చనిపోతుండటంతో రొయ్యల చెరువులను పండుగప్ప చెరువులుగా మార్పు చేశారు. కొంతకాలం పండుగప్ప పెంపకం లాభదాయకంగా ఉంది. దీంతో పండుగప్ప సాగును ఉప్పుటేరు తీర గ్రామాల్లో విస్తరించారు. వీటికి మేతగా వేసే గురక పిల్ల ధర కూడా పెరిగిపోయింది. దీంతో పెట్టుబడి వ్యయం పెరగటం, పండుగప్ప ధర తగ్గటంతో పెట్టుబడులు రాకపోయినప్పటికీ అయినకాడికి అమ్ముకుంటున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి పండుగప్పను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పండుగప్పకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



పార్థసారథి నామినేషన్‌కు శ్రేణులతో కలిసి వెళుతున్న ఎన్నారై వంశీ

కూటమిదే అధికారం : బొట్టు వంశీ

చాట్రాయి, ఏప్రిల్ 24: నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి అత్యధిక మెజారిటీతో గెలుపొందటంతో పాటు, రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధించి చంద్రబాబు సీఎం కావటం తథ్యమని ఎన్నారై టీడీపీ నాయకుడు బొట్టు వంశీ ధీమా వ్యక్తం చేశారు. నూజివీడులో బుధవారం పార్థసారథి నామినేషన్‌కు చాట్రాయి మండలం నుంచి భారీ ర్యాలీగా వంశీ తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సర్కార్ సంక్షేమ పథకాల ముసుగులో ప్రజలపై విపరీతమైన పన్నుల భారం మోపి పీల్చి పిప్పి చేసిందని, ప్రజలకు వాస్తవాలు అర్థమయ్యాయని ఇక వైసీపీకి ఓటమి ఖాయమన్నారు. నవ్యాంధ్రకు పూర్వవైభవం చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రజలు కూటమిని గెలిపించాలని కోరారు. టీడీపీ మండల అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి, నాయకులు బొట్టు లక్ష్మణరావు, మందలపు జగదీష్, వెల్ది రాజారావు, సాయిబాబు, తమ్మిశెట్టి లక్ష్మణరావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్థసారథి విజయమే లక్ష్యం

ముసునూరు, ఏప్రిల్ 24: నూజి వీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి విజయమే లక్ష్యమని కాట్రేనిపాడు గ్రామ టీడీపీ ముఖ్య నాయకులు అన్నారు. బుధవారం సారథి సతీమణి కమల లక్ష్మిని వారు కలసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నూజివీడు గడ్డపై టీడీపీ జెండాను ఎగురవేసేలా కృషి చేయాలని ఆమె కోరారు. కాట్రేనిపాడు గ్రామం నుంచి సారథికి మంచి మెజార్టీని తీసుకువస్తామని నాయకులు తెలిపారు.



మాట్లాడుతున్న మనస్వి

మనస్వికి టీచర్స్ యూనియన్ అభినందన

నూజివీడు టౌన్, ఏప్రిల్ 24: టెన్త్‌లో స్టేట్ ఫస్ట్ సాధించిన విద్యార్థిని ఆకుల వెంకట సాగనాయి మనస్విని డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ రీ ఆర్గనైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నూజివీడులో జరిగిన ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీను, పి.వెంకటేశ్వరరావు విద్యార్థినిని అభినందించారు. నూజివీడు నారాయణ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన మనస్వి ఇటీవల విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో 599 మార్కులు సాధించి స్టేట్‌ఫస్ట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. పీఆర్టీయూ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఆజాద్, రాంబాబు, సలహాదారు డాక్టర్ మరడాని అచ్యుత్‌రావు, నాగేంద్రసింగ్ తదితరులు పాల్గొన్నారు. తనను అభినందించిన ఉపాధ్యాయులకు మనస్వి కృతజ్ఞతలు తెలిపింది.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

కలిదిండి, ఏప్రిల్ 24 : మండలంలో పెదలంక పల్లిపాలెంలో బాల్య వివాహాన్ని ఐసీడీఎస్ అధికారులు బుధవారం అడ్డుకున్నారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీడీపీవో లావణ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లకు 18 ఏళ్లు, మగ పిల్లవాడికి 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు చేస్తే అంగన్‌వాడీ కార్యకర్తలకు సమాచారం అందించాలన్నారు.

కన్నుల పండువగా కోదండరాముడి కల్యాణం



నూజివీడు టౌన్, ఏప్రిల్ 24: నూజివీడు మండలం దిగవల్లి కోదండ రామాలయంలో స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఇక్కడ నవమి అనంతరం పౌర్ణమిరోజున సంప్రదాయ బద్ధంగా కోదండరాముడి కల్యాణం నిర్వహించటం ఆనవాయితీ. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించటంతో పాటు కల్యాణ ఘట్టాలను ఆలయ అర్చకులు భక్తులకు కళ్ళకు కట్టేలా వివరించారు. అనంతరం భారీ అన్నసమారాధనను ఆలయ కమిటీ నిర్వహించింది.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ముసునూరు, ఏప్రిల్ 24: కాట్రేనిపాడు శివారు హరిశ్చంద్రపురంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య జరిగిన శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది. ఆలయ నిర్వాహకులు పిన్నిబోయిన మంగేశ్వరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

దేవదాయ ధర్మదాయ శాఖ - శ్రీ దినవహి వారి సత్రం-విజయవాడ

అడ్వాన్స్ కౌలు హక్కునకు మాగాణి భూములు

టెండర్ - కం - బహిరంగ వేలము ప్రకటన

యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ 1వ పట్టణం, అర్బన్ మండలం, లింగం బొట్ల వారి వీధిలో ఉన్న "శ్రీ దినవహి" వారిసత్రం యొక్క సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగి యున్నటువంటి ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదకామనపూడి (గ్రామంలోని య.57.69 సెంట్లు మాగాణి భూమి) కి 3 సంవత్సరముల కాల పరిమితికి సాగు చేసుకొను అడ్వాన్సు కౌలు హక్కునకు ది : 06-05-2024 సోమవారం పెదకామనపూడి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు దేవదాయ ధర్మదాయ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ కౌలు వేలం పాటలు జరుపబడును.

వ.నెం.	సర్వే నెం.	విస్తీర్ణం	పాట తేది & సమయం
1.	32	42.55	06-05-2024 ఉదయం 11 గంటలకు
2.	17	9.18	06-05-2024 ఉదయం 11 గంటలకు
3.	170	5.96	06-05-2024 ఉదయం 11 గంటలకు

(1). వేలంపాట హిందు దేవదాయ ధర్మదాయ శాఖ చట్టము ననుసరించి అధికారుల పర్యవేక్షణలో వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి జరుపబడును. (2) సత్రమునకు సంబంధించి బకాయిలు ఉన్నవారు ఈ వేలంపాటలో పాల్గొనుటకు అనర్హులు (3) పాటలో పాల్గొనదలచినవారు ముందుగా ప్రథమ ధరావత్తును చెల్లించి పాటలో పాల్గొనే నిర్ణయము. (4) అంగీకరింపబడిన పాటు దారు ఒక సంవత్సరము మక్తా అడ్వాన్సుగా పాట పూర్తయిన వెంటనే చెల్లించు నిర్ణయం. తదుపరి 2 సంవత్సరములకు ప్రతిసంవత్సరం ముందస్తుగా మక్తా చెల్లించి సేద్యము చేసుకోవలెను. (5) ఇతర వివరములకు సత్రం కార్యాలయం నందు సంప్రదించవచ్చును.

ఎస్.అరుణ, కార్యనిర్వహణాధికారిణి
శ్రీదినవహి వారి సత్రం, విజయవాడ